
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States



Y. Sreedevi
Proprietor
9397317951
Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX
NANDINI MEMENTOS
Corporate Gifting & Printing Services
Specialists in Medals*Gift Items*Shalls

E.mail- nandinimementos2@gmail.com
Chikkadpally, Hyderabad 500 020.



సంపుటి : 23 | సంచిక : 127 | ది.24-7-2024 | విజయవాడ | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


# కేంద్ర బడ్జెట్ తొమ్మిది రంగాల్లో నాలుగింటికి పెద్దపీట..

- దేశ సమగ్రాభివృద్ధికి జాతీయ సహకార విధానం
- ఆంధ్రప్రదేశ్, బీహార్, ఝార్ఖండ్, బెంగాల్, ఒడిశా రాష్ట్రాల అభివృద్ధికి పూర్వోదయ పథకం అమలు
- స్టాంప్ డ్యూటీ పెంచుకునేందుకు రాష్ట్రాలకు అనుమతి
- ఈశాన్య రాష్ట్రాల్లో వందకు పైగా ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ శాఖల ఏర్పాటు
- ఏటా లక్ష మంది విద్యార్థులకు ఇ-వోచర్ల ద్వారా మొత్తం రుణంపై 3 శాతం వడ్డీ రాయితీ
- గ్రామీణాభివృద్ధికి రూ.2.66 లక్షల కోట్లు
- గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, ఉపాధి అవకాశాల కల్పనపై ప్రత్యేక దృష్టి
- రొయ్యల పెంపకం, మార్కెటింగ్ కోసం ఆర్థిక సహాయం
- రూ.26వేల కోట్ల వ్యయంతో రోడ్ కనెక్టివిటీ ప్రాజెక్టులు
- అమృత్‌సర్-కోల్‌కతా ఇండస్ట్రియల్ కారిడార్‌లో, బీహార్‌లోని గయాలో పారిశ్రామిక అభివృద్ధికి పూర్తి సహకారం

- భవిష్యత్తు బడ్జెట్‌లకు ఇది రహదారి: నిర్మలా సీతారామన్
- వరుసగా ఏడోసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్
- మోదీ 3.0 ప్రభుత్వ ప్రాధామ్యాలను వివరించిన ఆర్థిక మంత్రి
- వచ్చే ఐదేళ్లలో రూ. 2 లక్షల కోట్లతో 4.1 కోట్ల మందికి ప్రయోజనం చేకూర్చే పథకాలు
- వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ. 1.52 లక్షల కోట్ల కేటాయింపు
- ఐదు రాష్ట్రాల్లో జన్ సమర్థ్ ఆధారిత కిసాన్ క్రెడిట్ కార్డులు






**న్యూఢిల్లీ, జూలై 23 (వార్తాప్రభ) :** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేడు వరుసగా ఏడోసారి 2024 కేంద్ర బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవిష్యత్తు బడ్జెట్‌లకు ఇది మార్గనిర్దేశనం చేస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా మోదీ 3.0 ప్రభుత్వ 9 ప్రాధామ్యాలను ఆమె హైలైట్ చేశారు. ఈ తొమ్మిదింటిలో వ్యవసాయంలో ఉత్పాదకత, స్థితి స్థాపకత, ఉపాధి, నైపుణ్యం, మెరుగైన మానవ వనరులు, సామాజిక న్యాయం, తయారీ-సేవలు, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలిక సదుపాయాలు, ఆవిష్కరణలు, పరిశోధన, అభివృద్ధి, తర్వాతి తరం సంస్కరణలు ఉన్నాయి. భవిష్యత్ బడ్జెట్‌లు కూడా ఈ బడ్జెట్‌లోని ప్రాధామ్యాలపై ఆధారపడి ఉంటాయని నిర్మల తెలిపారు. పైన పేర్కొన్న తొమ్మిదింటిలో ఉపాధి, నైపుణ్యం, ఎంఎస్ఎంఈ (మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్) మధ్యతరగతి అనే నాలుగు ప్రాథమిక రంగాలపై ఈ బడ్జెట్ దృష్టి సారిస్తుందని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో రూ. 2 లక్షల కోట్లతో 4.1 కోట్లమంది యువతకు ప్రయోజనం చేకూర్చే పథకాలపై ప్రభుత్వం దృష్టిసారిస్తుందని చెప్పారు. అలాగే విద్య, ఉపాధి, నైపుణ్యం కోసం రూ. 1.48 లక్షల కోట్లు కేటాయించనున్నట్టు ఆర్థికమంత్రి తెలిపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ వేగవంతమైన వృద్ధి, ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా జాతీయ సహకార రంగాన్ని రూపొందించారు. వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ. 1.52 లక్షల కోట్లు కేటాయిస్తారు. రాష్ట్రాల భాగస్వామ్యంతో వ్యవసాయంలో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అమలును సులభతరం చేస్తారు. అలాగే, ఐదు రాష్ట్రాల్లో జన్ సమర్థ్ ఆధారిత కిసాన్ క్రెడిట్ కార్డులు ప్రారంభిస్తారు. రైతులకు సాయం చేసేందుకు 10 వేల అవసరాల ఆధారిత బయో ఇన్‌పుట్ వనరుల కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. వందకుపైగా అధిక దిగుబడినిచ్చే, వాతావరణాన్ని తట్టుకోగల 32 రకాల వ్యవసాయ, ఉద్యానవన పంటల వంగడాలు విడుదల చేస్తారు.

## ఏపీకి కేంద్ర బడ్జెట్ లో వరాల జల్లు

### అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్లు : నిర్మలా సీతారామన్

బడ్జెట్‌లో ఏపీకి ప్రత్యేక సదుపాయాలు కల్పించినట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. రాష్ట్ర విభజన తర్వాత గత ఐదేళ్ల వైకాపా పాలనలో ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌ను గట్టెక్కించేలా బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శుభవార్త చెప్పారు. కేంద్ర బడ్జెట్ లో ఏపీకి ప్రత్యేక ఆర్థిక సాయం ప్రకటించారు. రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్ల ఆర్థిక సాయం ఇవ్వనున్నట్లు వెల్లడించారు. అవసరాన్ని బట్టి భవిష్యత్తులో మరిన్ని అదనపు నిధులు కేటాయిస్తామని చెప్పారు.

**ఆ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ :** ఈ సందర్భంగా విభజన చట్టానికి అనుగుణంగా పోలవరం సత్వర నిర్మాణానికి సంపూర్ణ సాయం అందిస్తామని కేంద్రమంత్రి తెలిపారు. "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, రైతులకు జీవనాడి పోలవరం. భారత ఆహార భద్రతకు ఆ ప్రాజెక్టు ఎంతో కీలకమైనది. పోలవరం నిర్మాణం సత్వరం జరిగేలా చూస్తాం" అని నిర్మలమ్మ భరోసానిచ్చారు. ఏపీలో వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వనున్నట్లు నిర్మలమ్మ ప్రకటించారు. రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు మంజూరు చేస్తామన్నారు. విభజన చట్టం ప్రకారం పారిశ్రామికాభివృద్ధికి ప్రత్యేక సహకారం అందిస్తామని కేంద్రమంత్రి వెల్లడించారు. హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు అందిస్తామన్నారు. విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్‌లోని నోడ్‌లకు ప్రత్యేక సాయం చేస్తామన్నారు. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలకు నీళ్లు, విద్యుత్, రోడ్లు, హైవేల అభివృద్ధికి నిధులు కేటాయిస్తామన్నారు. విశాఖ - చెన్నై కారిడార్‌లో కొప్పర్తికి, హైదరాబాద్-బెంగళూరు కారిడార్‌లో ఓర్వకల్లుకు నిధులు ఇస్తామని తెలిపారు.

## అభివృద్ధి చెందిన దేశానికి పునాది వేసే బడ్జెట్ ఇది: ప్రధాని మోదీ

- కేంద్ర బడ్జెట్ 2024-25పై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు
- అన్ని వర్గాల ప్రయోజనం చేకూర్చే బడ్జెట్‌గా అభివర్ణన
- మధ్య తరగతి జీవుల సాధికారతకు దోహదపడుతుందని విశ్వాసం
- విద్య, నైపుణ్య ప్రమాణాలను పెంచుతుందని ఆశాభావం
- నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం మోదీ స్పందన



**న్యూఢిల్లీ, జూలై 23 (వార్తాప్రభ) :** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇవాళ (మంగళవారం) లోక్‌సభలో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ 2024-25పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసల జల్లు కురిపించారు. ఈ బడ్జెట్ సమాజంలోని అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చుతుందని, అభివృద్ధి చెందిన దేశానికి పునాది వేస్తుందని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. మధ్య తరగతి జీవుల సాధికారతకు దోహదపడుతుందని, ఉద్యోగాల కల్పనకు అపూర్వమైన ప్రోత్సాహకాన్ని ఇస్తుందని అభిలషించారు. బడ్జెట్ కేటాయింపులతో గ్రామీణ, పేదలు, రైతులు లబ్దిపొందుతారని అన్నారు. విద్య, నైపుణ్యాల ప్రమాణాలను పెంచుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ యువతకు కొత్త మార్గాలను చూపుతుందని అన్నారు. ఇక మధ్యతరగతి జీవులకు కొత్త బలాన్ని ఇస్తుందని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. పార్లమెంట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన అనంతరం ప్రధాని మోదీ మాట్లాడారు. ఈ బడ్జెట్ మహిళా కేంద్రీకృతమైదని, మహిళల సారధ్యంలో అభివృద్ధికి, శ్రామికశక్తిలో మహిళలను మరింత భాగస్వామ్యం చేయడానికి ఈ బడ్జెట్ దోహదపడుతుందని అన్నారు. అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించిన బడ్జెట్ ఇది అని, మౌలిక సదుపాయాలపై పెట్టుబడులను పెంచిందని అన్నారు.

**ఆర్థిక వృద్ధికి దోహదం..** రానున్న కొన్నేళ్ల వ్యవధిలో ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించేలా ఈ బడ్జెట్ ఉత్ప్రేరకంగా పనిచేస్తుందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. కొత్త పన్ను విధానంలో నిబంధనలను సడలించడం ద్వారా పన్ను భారం తగ్గింపుపై ప్రభుత్వం దృష్టి సారించిందని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. అంతరిక్ష రంగ అభివృద్ధికి రూ.1,000 కోట్లు కేటాయించామని మోదీ ప్రస్తావించారు. కొత్త ఆవిష్కరణలు, కొత్త స్టార్టప్ రంగాలకు బడ్జెట్‌లో కేటాయింపులు చేశామని ప్రస్తావించారు. నగరం, పట్టణం, గ్రామం, చివరిగా ఇంటి స్థాయిలో వ్యవస్థాపకులను సృష్టించాలని తమ ప్రభుత్వం భావిస్తోందని, ప్రతి ఇంటిలో పారిశ్రామికవేత్తలు ఉద్భవించాల్సిన అవసరం ఉందని తాము భావిస్తున్నట్టు మోదీ వివరించారు. భారతదేశాన్ని అంతర్జాతీయ తయారీ కేంద్రంగా మార్చాలని తమ ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుందని, ఈ లక్ష్యాలకు బడ్జెట్ బాటలు వేస్తుందని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు.

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణపై కక్ష చూపించారు

- అన్ని రూపాల్లో నిరసన తెలియజేస్తాం: సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,జూలై 23 (వార్తాప్రభ) :** కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరసన వ్యక్తం చేశారు. "తెలంగాణ పట్ల పూర్తి వివక్షను ప్రదర్శించారు. కక్ష పూరితంగా వ్యవహరించారు. బడ్జెట్‌లో తెలంగాణ అనే పదాన్ని నిషేధించారు. ఈ రకంగా కక్ష పూరితంగా వ్యవహరించడం చరిత్రలో ఎప్పుడూ జరగలేదు" అని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై మంత్రివర్గ సహచరులతో కలిసి ముఖ్యమంత్రి మీడియా సమావేశంలో స్పందించారు. తెలంగాణ పట్ల ప్రదర్శించిన వివక్షపై అసెంబ్లీలో చర్చ చేపట్టి ప్రభుత్వ నిరసనను కేంద్రానికి తెలియజేస్తామని చెప్పారు. "వికసిత్ భారత్‌లో తెలంగాణ భాగం కాదని కేంద్రం భావిస్తున్నట్టు తాజా వైఖరిని బట్టి స్పష్టమవుతోంది. తెలంగాణ అభివృద్ధికి నిధులు ఇవ్వాలని స్వయంగా మూడుసార్లు ప్రధానమంత్రి ని కలిసి కోరాం. వివక్ష లేని, వివాదాలు లేని, కేంద్రం, రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు కలిగి అభివృద్ధికి సహకరించాలని కోరాం. కానీ బడ్జెట్‌లో తెలంగాణ అనే పదాన్నే నిషేధించారు" అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. "ఇతర రాష్ట్రాల కేటాయింపులపై తమకెలాంటి అభ్యంతరాలు లేవు. విభజన చట్టంలో పొందుపరిచిన మేరకు ఆంధ్రప్రదేశ్‌కు నిధులు కేటాయించినప్పుడు అదే చట్టంలో పేర్కొన్న తెలంగాణ అంశాలపై ఎందుకు వివక్ష చూపించారు? ఎందుకు నిధులు కేటాయించలేదు? దక్షిణాది రాష్ట్రాల పట్ల కేంద్రం వివక్ష ప్రదర్శిస్తోంది. ఆ వివక్షపై దక్షిణాది రాష్ట్రాలతో కలిసి పోరాటం చేస్తాం. కలిసొచ్చే ప్రభుత్వాలతో మా వైఖరిని కేంద్రానికి స్పష్టంగా చెబుతాం" అని అన్నారు. తెలంగాణకు ప్రధానంగా బయ్యారం ఉక్కు కర్మాగారం, కాజిపేట కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీకి నిధులు, ఐఐఎం ఏర్పాటు, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు నిధులు, రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, పాలమూరు %-% రంగారెడ్డి ప్రాజెక్టు, వరంగల్ ఎయిర్‌పోర్ట్, మరుగున పడిన ఐటీఐఆర్ ప్రాజెక్టు పునరుద్ధరణ, రైతులకు ప్రత్యేక కార్యాచరణ, వైద్య ఆరోగ్యం, విద్య, ఉపాధి కల్పనలో తెలంగాణకు ఏవీ ఇవ్వలేదన్నారు. ప్రతి రాష్ట్రంలో ఐఐఎం ఏర్పాటు చేయాలని సంకల్పించిన నేపథ్యంలో తెలంగాణలో ఐఐఎం ఏర్పాటు చేయాలని స్వయంగా ప్రధానమంత్రి ని కలిసి విజ్ఞప్తి చేశాం. కానీ తెలంగాణకు ఐఐఎం ఇవ్వబోమని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ లేఖ రాశారు. ఎందుకు ఇవ్వరు? ఎందుకింత వివక్ష? అంటూ నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై ఇక్కడి నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించాలని అన్నారు. "ఈ వైఖరి ఏమాత్రం సమంజసం కాదు. సహేతుకం కాదు. మా నిరసనను కేంద్రానికి తెలియజేస్తాం" అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున ప్రధాని మోదీకి, నిర్మలా సీతారామన్ కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను: సీఎం చంద్రబాబు

- ఏపీకి గణనీయంగా కేటాయింపులు చేసిన కేంద్రం
- హర్షం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి,జూలై 23 (వార్తాప్రభ) :** కేంద్ర బడ్జెట్ పై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. ఏపీ అవసరాలను గుర్తించి, అందుకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కు ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని వెల్లడించారు. ఏపీ రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు, పారిశ్రామిక రంగం, ఏపీలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించడం హర్షణీయం అని పేర్కొన్నారు. ఏపీ పునర్ నిర్మాణం దిశగా కేంద్రం అందిస్తున్న ఈ సహకారం ఎంతగానో ఉపకరిస్తుందని చంద్రబాబు వివరించారు. ఎంతో భరోసా అందించేలా ఉన్న ఇటువంటి ప్రగతిశీల బడ్జెట్ ను సమర్పించినందుకు కేంద్ర ప్రభుత్వాన్ని అభినందిస్తున్నానని తెలిపారు.

**ఏపీకి కేంద్ర బడ్జెట్ లో కేటాయింపులు...** ఈ ఆర్థిక సంవత్సరంలో అమరావతికి రూ.15 వేల కోట్ల ప్రత్యేక సాయం అవసరమైతే వివిధ ఏజెన్సీల ద్వారా మరిన్ని నిధుల కేటాయింపు పోలవరం ప్రాజెక్టుకు సహాయ సహకారాలు ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ పారిశ్రామికాభివృద్ధికి తోడ్పాటు అందించే విద్యుత్, రైల్వే, నీటి ప్రాజెక్టులకు నిధులు మంజూరు విభజన చట్టంలో పేర్కొన్నట్టుగా రాయలసీమ, కోస్తాంధ్రలో వెనుకబడిన ప్రాంతాలకు గ్రాంట్ లు విశాఖ-చెన్నై కారిడార్ లో కొప్పర్తికి ప్రాధాన్యం

## ప్రతిపక్ష హోదా కోసం కోర్టుకు జగన్




**అమరావతి,జూలై 23 (వార్తాప్రభ) :** ప్రతిపక్ష నేత హోదా కోసం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అలుపెరగని పోరాటం చేస్తున్నారు. తానే ప్రతిపక్ష నాయకుడ్నని ప్రతిపక్ష హోదా ఇవ్వాలని గతంలో స్పీకర్ కు లేఖ రాశారు.తాజాగా ఆ హోదా ఇచ్చేందుకు స్పీకర్ నిరాకరించారు. ఆయనను వైసీపీ ఫ్లోర్ లీడర్ గానే గుర్తించారు. దీంతో వెంటనే జగన్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తనకు ప్రతిపక్ష నేత హోదా ఇచ్చేలా స్పీకర్ ని ఆదేశించాలని హైకోర్టును కోరారు. ప్రతిపక్ష నేత హోదా కోసం లేఖ రాసినా ఇవ్వలేదని పిటిషన్లో జగన్ పేర్కొన్నారు. ఏపీలో అధికార పార్టీ కాకుండా ఉన్న మరో పార్టీ తమదేనని జగన్ చెబుతున్నారు. ప్రతిపక్ష హోదా ఇవ్వకపోవడం రాజ్యాంగ విరుద్ధమని వాదిస్తున్నారు. అసెంబ్లీ మొత్తం సభ్యుల్లో పది శాతం సీట్లు ఉంటేనే ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వాలని రాజ్యాంగంలో లేదని జగన్ ఇంతకు ముందు స్పీకర్కు లేఖ రాశారు. మామూలుగా అయితే పది శాతం సీట్లు వస్తే ప్రతిపక్ష నేతగా గుర్తిస్తారు. రెండు, మూడు పార్టీలకు పది శాతం కన్నా ఎక్కువ సీట్లు వస్తే ఎక్కువ సీట్లు వచ్చిన పార్టీని ప్రధాన ప్రతిపక్షంగా స్పీకర్ గుర్తిస్తారు. కానీ ఏపీలో గత ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైసీపీ కేవలం పదకొండు సీట్లకే పరిమితం అయింది. కనీసం పద్దెనిమిది సీట్లు వచ్చి ఉంటే ఇలా తనకు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వాలని స్పీకర్ ను అడగాల్సి వచ్చేది కాదు. కానీ స్పీకర్ నిర్ణయాల్లో కోర్టులు జోక్యం చేసుకోలేవని నిపుణులు చెబుతున్నారు. ప్రతిపక్ష హోదా స్పీకర్ ఇవ్వాలని జగన్ అడుగుతున్నారంటేనే నిబంధనల ప్రకారం ఆయనకు రావాల్సిన సీట్లు రాలేదని అర్థం అవుతుందని అలాంటి రూల్ లేనప్పుడు అడగాల్సిన అవసరం ఏముందని ఆటోమేటిక్ గా ప్రతిపక్ష నేత హోదా వస్తుంది కదా అన్న ప్రశ్నలు వస్తున్నాయి. గత 2014, 2019 లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి దేశవ్యాప్తంగా పది శాతం సీట్లు రాలేదు. అందుకే ఆ పార్టీ పక్ష నేతను ప్రధాన ప్రతిపక్షనేతగా గుర్తించలేదు.

## పోలవరం ప్రాజెక్టు డిజైన్లకు అనుమతులు ఇప్పించండి

- సిడబ్ల్యుసి ఛైర్మన్ ను కలిసి కోరిన మంత్రి రామానాయుడు



**అమరావతి,జూలై 23 (వార్తాప్రభ) :** పోలవరం ప్రాజెక్టు సేఫ్టీకి రాజీ పడకుండా డిజైన్లకు త్వరితగతిన అనుమతులు ఇవ్వాలని సి డబ్ల్యూ సి ఛైర్మన్ కుష్వేందర్ ఓహ్రా ను రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కోరారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందిస్తూ ఎన్డీఏ ప్రభుత్వ తొలి ప్రాధాన్యత పోలవరం ప్రాజెక్టుయేనన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులకు సంబంధించి డిజైన్లు లో జాప్యం లేకుండా అనుమతిలిస్తామని హామీ ఇచ్చారు. ఢిల్లీలో మంగళవారం సి డబ్ల్యూ సి ఛైర్మన్ ను ఆయన చాంబర్లో మంత్రి రామానాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను సత్కరించి పుష్పగుచ్ఛం, జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సి డబ్ల్యూ సి ఛైర్మన్ ఓహ్రా కు మంత్రి రామానాయుడు పోలవరం ప్రాజెక్టు నిర్మాణం అత్యవసరమని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యం అయ్యే ప్రతి సంవత్సరం వంట ఆయకట్టు నష్టం 3 వేల కోట్లు, జల విద్యుత్తు అందుబాటులోకి రాకపోవడం వలన మ-రో మూడు వేల కోట్లు, వరద సమయంలో గోదావరి జిల్లాల పంట నష్టం 2000 కోట్లు, ప్రతి సంవత్సరం అంచనా విలువ పెరగడం వలన 2000 కోట్లు ఈ రకంగా ఒక సంవత్సరానికి సుమారు పదివేల కోట్లు ఐదేళ్ల ఆలస్యానికి 50 వేల కోట్లు నష్టపోతున్నామని వివరించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తితో ఈ నష్టాన్ని కొంతవరకు నివారించవచ్చునని మంత్రి రామానాయుడు తెలిపారు. అందువలన ఎంత త్వరితగతిన పూర్తి చేసుకుంటే రాష్ట్రానికి దేశానికి బహుళ ప్రయోజనాలు కలుగుతాయని చెప్పారు. మంత్రి రామానాయుడు తో పాటు జల వనరుల శాఖ ముఖ్య కార్యదర్శి సాయి ప్రసాద్, సలహాదారులు వెంకటేశ్వరరావు లు ఉన్నారు.

## వార్తాప్రభ - పంచాంగం

**24-7-2024 బుధవారం**

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు, జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం. ఆషాఢమాసం, శుక్లపక్షం
తిథి : తదియ ఉ.7.31 వరకు, తదుపరి చవితి తె.4.40 వరకు
నక్షత్రం : శతభిషం సా.6.14 వరకు
వర్జ్యం : రా.11.42-1.10 వరకు
దుర్ముహూర్తం : ప.11.43 నుండి 12.35 వరకు
రాహుకాలం : మ. 12.09 - 1.46 వరకు
మంచి సమయం : ప.8.45 నుండి 9.25 వరకు
సూర్యోదయం : 5.41కి
సూర్యాస్తమయం : 6.37కి

వార్తాప్రభ తెలుగు దినపత్రిక
జులై 1 నుంచి శుభారంభం
క్లాసిఫైడ్స్
రోజుకు రూ.300/- మాత్రమే
మినిమం 1X6 నెలకు : రూ.1999/-
మరిన్ని వివరాలకు :
9347993188, 9666568661
● అమ్మకం
● అద్దెకు
● కంప్యూటర్
● ఫర్నీచర్స్
● స్థలం
● ఆటోమొబైల్స్
● కావలెను
● సర్వీసు

## వార్తాప్రభ - రాశిఫలాలు




12 రాశుల వారు ఎలాంటి పరిహారాలు పాటించాలనే ఆసక్తికరమైన విషయాల ను ఇప్పుడు తెలుసుకుందాం...

**మేష రాశి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు వైవాహిక జీవితంలో మాధుర్యం ఉంటుంది. మీ జీవిత భాగస్వామి కూడా సంతోషంగా కనిపిస్తారు. ఉద్యోగులు ఈరోజు తమ కోపాన్ని అదుపులో ఉంచుకోవాలి. లేకుంటే సీనియర్ అధికారులతో విభేదాలు రావొచ్చు.

**వృషభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ప్రభుత్వ ఉద్యోగాల్లో పనిచేసే వ్యక్తులు తమ పనులన్నీ నిజాయితీగా చేయాలి. లేకుంటే అధికారుల నుంచి ఇబ్బందులు ఎదురుకావాల్సి ఉంటుంది. కాబట్టి జాగ్రత్తగా ఉండాలి. మీరు కుటుంబంలోని సోదరులు, సోదరీమణుల నుండి ప్రేమను అందుకుంటారు.

**మిధున రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో ఉద్యోగులు శుభ ఫలితాలు పొందుతారు. ఈరోజు ఉద్యోగులకు పదోన్నతులు లభించే అవకాశాలు ఉన్నాయి. అధికారులతో మీ ప్రసంగంలో మాధుర్యాన్ని కొనసాగించాలి. ఈరోజు కుటుంబంలో వాదోపవాదాలు ఉండొచ్చు.

**కర్కాటక రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు కుటుంబంలో ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుంది. ఈరోజు మీ వ్యాపారంలో కొత్త వ్యూహంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఉద్యోగాలకు సంబంధించిన వ్యక్తులకు ఈరోజు కార్యాలయంలో మంచి వాతావరణం ఉంటుంది.

**సింహ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో విద్యార్థులు కొంత ఒత్తిడిని ఎదుర్కొంటారు. పోటీ పరీక్షలకు ఈరోజు కొన్ని అడ్డంకులు ఎదురుకావొచ్చు. ఈరోజు అన్నదమ్ముల సమస్యలు కొన్ని పరిష్కారమవుతాయి. కుటుంబ ఖర్చులు పెరగొచ్చు.

**కన్య రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు సామాజిక రంగంలో గౌరవం పొందుతారు. ఈ కారణంగా ప్రజలు మీతో స్నేహం చేయడానికి కూడా ప్రయత్నిస్తారు. ఈరోజు కుటుంబంలో కొన్ని సమస్యలు తలెత్తొచ్చు. మీరు ఆస్తిలో పెట్టుబడి పెట్టాలని ఆలోచిస్తున్నట్లయితే, దాని కదిలే, స్థిరమైన అంశాలను జాగ్రత్తగా చూడండి.

**తులా రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు పిల్లల పెళ్లి విషయంలో ఏమైనా టెన్షన్ పడుతుంటే ఈరోజుతో ముగిసిపోతుంది. ఈరోజు మీ తల్లిదండ్రుల ఆరోగ్యం గురించి జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే వారి పాత అనారోగ్యాలు ఈరోజు మిమ్మల్ని ఇబ్బంది పెట్టొచ్చు.

**వృశ్చిక రాశి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు బంధువుల నుంచి మద్దతు పొందుతారు. ఉద్యోగ రంగంలో ఉన్న వారు కూడా విజయం సాధిస్తారు. మతపరమైన కార్యకలాపాల వల్ల సమాజంలో మీ కీర్తి పెరుగుతుంది. ఈరోజు, మీ పనిలో ఏదైనా ప్రత్యేకంగా చేయడానికి ప్రయత్నిస్తారు.

**ధనస్సు రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో వ్యాపారులు ఈరోజు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే మీ ప్రత్యర్థులు ఈరోజు మీకు ఇబ్బందులు కలగొచ్చు. వారు మీ పనిని చెడగొట్టడానికి ప్రయత్నిస్తారు. కాబట్టి సోమరితనం విడిచిపెట్టి స్థిరంగా ఉండాలి.

**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ప్రతికూల పరిస్థితుల్లో మంచి నిర్ణయాలు తీసుకోవాలి. దీంతో మీరు భవిష్యత్తులో మంచి ప్రయోజనాలు పొందొచ్చు. ఈరోజు మీ పని ప్రాంతంలోని అన్ని పనులను సకాలంలో పూర్తి చేయాల్సి ఉంటుంది. లేకుంటే అధికారులతో కొంత విభేదాలు ఉండొచ్చు.

**కుంభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో ప్రభుత్వ ఉద్యోగాలతో సంబంధం ఉన్న వ్యక్తులు ఈరోజు బదిలీ గురించి సమాచారాన్ని పొందొచ్చు. మీ ప్రేమ జీవితంలో మాధుర్యం ఉంటుంది. మీ జీవిత భాగస్వామిని ఎక్కడికైనా తీసుకెళ్లొచ్చు. విద్యార్థులకు ఈరోజు కొత్త విషయాలు నేర్చుకునే అవకాశం ఉంటుంది.

**మీన రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో విద్యార్థులు ఈరోజు పోటీ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధిస్తారు. మీ కుటుంబ జీవితంలో సంతోషంగా ఉంటుంది. ఉద్యోగులు కార్యాలయంలో స్నేహితులుగా కలిసే శత్రువుల పట్ల జాగ్రత్తగా ఉండాలి. లేకుంటే వారు మీకు హాని కలిగించే ప్రయత్నం చేయొచ్చు.

పోతిన కుమార్ సెల్ : 6300148993 9014094388
విజయ మిల్క్ పార్లర్
కుమార్ మిల్క్
విన్నకోటవారి చౌక్, విజయవాడ-1
మా వద్ద విజయవారి పాలు, పాల పదార్ధములు ఆర్డరుపై సప్లయి చేయబడును.
డోర్ డెలివరీ సౌకర్యము కూడా కలదు
VIJAYA Simply the Best

Satish : 8019483304 - Ranga : 9247284050
దివ్యసాయి ఎలక్ట్రికల్స్
DIVYASAI ELECTRICALS
WHOLESALE & RETAIL ELECTRICAL GOODS
Opp. Steel Palce, Samarangam Chowk, Main Road, Vijayawada - 520 001
VIHAN GM legrand FINECAB

## మా బావ పంచకట్టు వేడుక చూద్దాం రారండోయ్..

● టిడిపి చైల్డ్ లీడర్ నిహాన్



**విస్సన్నపేట,జూలై 23 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో చైతన్య ఆర్తో కేర్ అధినేత డాక్టర్ చైతన్య సౌమ్య దంపతుల కుమారుడు టిడిపి చైల్డ్ లీడర్ నిహాన్ తమ బావ రాహుల్ పంచ కట్టు వేడుకకు తరలి రావలసిందిగా అందరిని కోరడం జరిగింది. మరిన్ని వివరాలలోకి వెళితే 20 24 ఎన్నికలలో టిడిపి గెలుపు కొరకు తాత కుంట్ల గ్రామంలో గెలుపే లక్ష్యంగా ఈవీఎం అవగాహన కార్యక్రమంలో ముద్దు ముద్దు మాటలతో సైకిల్ గుర్తు పైన బటన్ నొక్కాలని తనదైన శైలిలో అవగాహన కల్పిస్తూ తమ అమ్మ నాన్నలతో ప్రజలలోకి వెళ్లడం జరిగింది. ల్యాండ్ లార్డ్ ఎన్ టీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తమ మనవడు నిహాన్ ఎన్నికల సమయంలో తాను కూడా వస్తానని మారాం చేయటంతో తమ కుటుంబ సభ్యులతో తీసుకువెళ్లి ఈవీఎం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.

## మహనీయులే మార్గదర్శకం కావాలి - డా.బి.ఈ.వి. ఎల్.నాయుడు



**కాకినాడ,జూలై 23 (వార్తాప్రభ) :** ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో లోకమాన్య బాలగంగాధర తిలక్,చంద్రశేఖర్ ఆజాద్ ల జయంతి వేడుకలు నిర్వహిఒచినట్లు ఆదిత్య డిగ్రీ పీ.జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా. బి.ఇ.వి. ఎల్. నాయుడు తెలిపారు. "స్వరాజ్యం నా జన్మహక్కు.. దాన్ని సాధించితీరుతాను' అంటూ స్వాతంత్ర్యోద్యమ పోరాటంలో స్వరాజ్య వాధాన్ని వినిపించిన జాతీయవాధి లోకమాన్య బాలాగంగాధర తిలక్ ,ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు,సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుండి తరిమికొట్టవచ్చునని నమ్మి అది ఆచరణలో పెట్టిన మహనీయుడు చంద్రశేఖర్ ఆజాద్ జయంతి వేడుకలు ఆదిత్య డిగ్రీ కళాశాలలో జరిగాయి.ఈ సందర్భంగా లోకమాన్య బాలగంగాధర తిలక్,చంద్రశేఖర్ ఆజాద్ చిత్రపటాలకు అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు పూలమాలలు వేసి నమస్కరించారు.తదుపరి ఆయన మాట్లాడుతూ ప్రజలలో జాతీయస్ఫూర్తి రగిల్చేందుకు వీలున్న అవకాశాలన్ని వదలకుండా గణపతి,శివాజి ఉత్సవాలు నిర్వహించి ప్రజలను సమీకరించి వారిని జాతీయోద్యమం వైపు నడిపించిన మహనీయులు తిలక్ అని,దేశం కోసం ప్రాణాలను తృణప్రాయంగా వదిలిన వీరుడు,గొప్పదేశభక్తుడు, నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడిన మహెూన్నత వ్యక్తి చంద్రశేఖర్ ఆజాద్ అని ఇటువంటి ప్రముఖులు నేటి యువతకు మార్గదర్శకమని విద్యార్థులకు పిలుపునిచ్చారు.మహానుభావుల జయంతి వేడుకలు నిర్వహించడం మంచి సంప్రదాయమని ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్.ఎస్.ఎస్. బృందాన్ని ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డా.ఎన్.శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ ఎన్. సుగుణా రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ,ఇన్చార్జి ఎన్. మూర్తి,ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారులు టి.తేజేశ్వరరావు, ఎల్.దివాకరరావు,గౌరీ ప్రియ, ఎస్వీఆర్ ప్రభాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మూడవ తరగతికి ముహూర్తం కుదిరింది




**విస్సన్నపేట,జూలై 23 (వార్తాప్రభ) :** నేటి బాలలే రేపటి పౌరులు అని వెలిగెత్తి సాటే మేధావులు ఉన్న మా సమాజంలో విద్యార్థుల జీవితాలతో విద్యాశాఖ అధికారులు దోబూచులాడుతున్న వైనం తెలియ వచ్చింది. విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు మాసాలు జరుగుతున్న ఈనాటికి మూడవ తరగతి విద్యార్థులకు టెస్ట్ పుస్తకాలు యూనిఫామ్ షూ సాక్స్ బ్యాగ్ బెల్ట్ సోమవారం వరకు అందకపోవటాన్ని విద్యాశాఖ అలసత్వంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. నాడు నేడు కార్యక్రమం ద్వారా కోట్లాది రూపాయలకు ఖర్చుపెట్టి అత్యాధునిక సౌకర్యాలతో మార్పులు తెచ్చిన సమయపాలన పాటించని విద్యాశాఖ అధికారుల వలన విద్యార్థులు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు విద్యా సంస్థలలో చేర్చేందుకు ఎంతో ప్రయాసలతో అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. మరికొన్ని తరగతుల వారికి కొన్ని పుస్తకాలు రాలేదని తెలుస్తోంది. ఇండెంట్ రాని కారణంగా తాము అందించలేకపోయామని ఒక అధికారి చెప్పి చేతులు దులుపుకున్నట్లుగా అనుకుంటున్నారు.



ప్రముఖ బిసి, యాదవ సంఘ రాష్ట్ర నాయకులు ఆలా బాలయ్య యాదవ్ సినీ నటులు మరియు ప్రొడ్యూసర్ అయినా తేలు రాధాకృష్ణ యాదవ్ ని వారి సినిమా ప్రొడక్షన్ ఆఫీస్ లో కలవడం జరిగింది. తేలు రాధాకృష్ణ యాదవ్ సుమారు వందకు పైగా సినిమాలలో నటించి, మూడు సినిమాలు నిర్మించి వున్నారు. వారి కృషిని అభినందిస్తూ వారి ఆఫీస్ లో ఈ సందర్భంగా ఆలా బాలయ్య యాదవ్ తేలు రాధాకృష్ణ యాదవ్ కి శ్రీకృష్ణ దేవరాయలు పుస్తకమును బహుకరిస్తున్న చిత్రం
–హైదరాబాద్, జూలై 23 (వార్తాప్రభ) :

## రాష్ట్రానికి అధిక కేంద్ర నిధులు కేటాయింపు కూటమి ఘనతే..



**కాకినాడ,జూలై 23 (వార్తాప్రభ) :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లోఅధిక నిధులు సాధించిన ఘనత సీఎం చంద్రబాబు,పవన్ కళ్యాణ్ పురందేశ్వరిలకే దక్కుతుందని నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు అన్నారు. దివంగత విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు తనయుడు నందమూరి రామకృష్ణ జన్మదిన వేడుకలు నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.వివిధ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేసి ఫౌండేషన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి సాయిరాం వర్మ, రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పు మురళీకృష్ణ, ఫౌండేషన్ ప్రశాంత్ చౌదరి, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ ప్రత్తిపాడు ఫౌండేషన్ అధ్యక్షులు అడపా జగదీష్ సహకారంతో నందమూరి రామకృష్ణ జన్మదినం సందర్భంగా అన్నా ఎన్టీఆర్ జనార్దన్ క్యారేజీలో 787వ రోజు పేదలకు భోజన వసతి కల్పించారు.సుబ్బు మాట్లాడుతూ నందమూరి రామకృష్ణ మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. తెలుగు సినీ నిర్మాతగా ఎన్నో సందేశాత్మకైనా చిత్రాలు అందించారని అదేవిధంగా బాలకృష్ణ ఫాన్స్ గౌరవ అధ్యక్షులుగా ఉంటూ కార్యకర్తలు, ఫౌండేషన్ సభ్యులకు వారధిగా పనిచేస్తున్న తీరు అమోఘమని అన్నారు. కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నిధులు కేటాయించడంలో ముఖ్యపాత్ర పోషించిన నారా చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్, దగ్గుబాటి పురందేశ్వరిలకు అభినందనలు తెలిపారు. అమరావతి రాజధానికి బడ్జెట్ భాగంగా 15000 కోట్లు ప్రకటించడానికి హర్షం వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టు కూడా నిధులు నిధుల విడుదల చేస్తారని సరైన సమయానికి ప్రాజెక్టు పూర్తి చేస్తామని చెప్పడం కూడా సంతోషకర విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మండపాక నాగబాబు, కర్రి వీరబాబు, ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## నాని రాజుకు మహాత్మా గాంధీ ఫెలోషిప్ జ్ఞాపిక



**అమలాపురం,జూలై 23 (వార్తాప్రభ) :** అమలాపురం సాయి సంజీవిని వాకర్స్ యోగా ఆరోగ్య సేవా సంస్థ అధ్యక్షులు, అమలాపురం మున్సిపల్ వైస్ ఛైర్మన్ రుద్రరాజు వెంకటరాజు నాని రాజుకు అంతర్జాతీయ వాకర్స్ సంస్థ అందజేసిన మహాత్మా గాంధీ ఫెలోషిప్ జ్ఞాపికను వాకర్స్ ఇంటర్నేషనల్ చీఫ్ కో–ఆర్డినేటర్ తేతల సత్యనారాయణ రెడ్డి సాయి సంజీవిని వాకర్స్ యోగా ఆరోగ్య సేవా సంస్థ అమలాపురం భూపయ్య అగ్రహారంలోని రుద్రరాజు కాంప్లెక్సులో నిర్వహించిన ఆరోగ్య సదస్సులో నాని రాజుకు జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు.సాయి సంజీవిని వాకర్స్ ఆరోగ్య సేవా సంస్థకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉందని ఆ గుర్తింపును సేవా కార్యక్రమాల ద్వారా పేద ప్రజలకు సేవ చేస్తూ కొనసాగించాలని ఆయన అన్నారు.103 జిల్లాలో వాకర్స్ క్లబ్బు లు ఆరోగ్య కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు కూడా సేవా భావంతో కొనసాగిస్తున్నారని ఇది శుభ పరిణామం సత్యనారాయణ రెడ్డి అన్నారు. ఈ ఆరోగ్య సదస్సులో సత్యనారాయణ రెడ్డి 'నడక ఆరోగ్యం' అంశంపై ప్రసంగించారు. ఆరోగ్య సంస్థ అధ్యక్షులు నాని రాజు అధ్యక్షత వహించారు సంస్థ కార్యదర్శి,సాహితీవేత్త నడక కవి డా.నల్లా నరసింహమూర్తి నడక అంశంపై ఆయన రచించిన"నడక ఆరోగ్య వెలుగు "నానీల కవితలు చదివారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కోపిశెట్టి నాగేశ్వరరావు,కోశాధికారి డా.బి.వి.వి.సత్యనారాయణ, సహాయ కార్యదర్శి మాకే బాలార్జున సత్యనారాయణ, ఉపాధ్యక్షులు పసలపూడి సతీష్, కొత్తూరు శ్రీనివాస్,శేర్,జాలీ వాకర్ కడలి సత్యనారాయణ,మహిళా వాకర్స్ ఆరోగ్య సంస్థ జాలీ వాకర్ కడలి రామలక్ష్మి, దొడ్డి సత్యవేణి పాల్గొన్నారు.

## కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం






**ఏలూరు జిల్లా/నూజివీడు,జూలై 23 (వార్తాప్రభ) :** కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూలమైన విధానాలను అమలు చేయాలని ప్రయత్నిస్తున్నదని ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఓబులేష్ విమర్శించారు. ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే అధ్యక్షతన స్ఫూర్తి భవనంలో జిల్లా స్థాయి విస్తృత కౌన్సిల్ సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఓబులేష్ మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కార్మిక కోడ్లుగా మార్చి కార్మికులకు నష్టం వాటిల్లే విధానాలకు ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. కార్మిక చట్టాలను పరిరక్షణకు ఆగస్టు 9న క్విట్ కార్పోరేట్ కార్యక్రమానికి కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి అనుబంధ కార్మిక సంఘాలు తప్పనిసరిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ మరియు ప్రైవేటీకరణ విధానాలపై రానున్న రోజులలో పోరాటాలను విస్తృత పరిచేందుకు సెప్టెంబర్ 1 నుండి మూడు రోజులపాటు విశాఖ నగరంలో ఏఐటియుసి జాతీయ సమ్మేళనం జరుగుతుందని తెలిపారు. సమ్మేళనం ప్రారంభం రోజున అంటే సెప్టెంబర్ 1వ తేదీన వేలాదిమంది ఉద్యోగ కార్మికులతో నగరంలో ర్యాలీ బహిరంగ సభ జరుగుతుందన్నారు. దానికి ఏలూరు జిల్లా నుండి అధిక సంఖ్యలో ఉద్యోగులు కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఓబులేష్ పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ జాతీయ సమ్మేళనం చాలా ఖర్చుతో కూడుకున్నదని దానికి దేశవ్యాప్తంగా 500 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని, మూడు రోజులపాటు భోజన వసతి ఏర్పాట్లకు లక్షలాది రూపాయలు ఖర్చవుతున్న కారణంగా ఏలూరు జిల్లా నుండి కూడా ఆర్థిక సహాయం అందించాలని కోరారు. సమావేశంలో పాల్గొన్న ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చలసాని వెంకట రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిందని, ఈ ప్రభుత్వం గతంలో కూడా రాష్ట్రంలో పాలన చేసిన సందర్భంలో ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కారంలో ఎటువంటి కృషి చేయలేదని విమర్శించారు. ఈ ప్రభుత్వాలు కార్మిక సంక్షేమానికి కృషి చేస్తాయని భ్రమలు పెట్టుకోవద్దని కార్మిక వర్గానికి సూచించారు. కార్మికుల సమస్యలు పరిష్కారానికి పోరాటాలే శరణ్యమన్నారు. ఏలూరు జిల్లాలో ఏఐటియుసి అనుబంధ ఉద్యోగ కార్మిక సంఘాలు నిత్యం సభలు సమావేశాలు జరుపుకొని, ఆయా రంగాలలో పనిచేస్తున్న ఉద్యోగులు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి పోరాట రూపాలను రూపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఏలూరు జిల్లాలో ఏఐటీయూసీ నిర్మాణాన్ని క్రియాశీలకంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ ఏలూరు జిల్లా కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు ఏఐటియుసి సంఘ కార్యకలాపాల రిపోర్టును సమర్పించారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు కే కృష్ణమాచార్యులు, బి కే ఎం యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు సిహెచ్ పుల్లారావు, తొర్లపాటి బాబు, డి లక్షణమూర్తి, భజంత్రీ శ్రీనివాసరావు, ఏ అప్పలరాజు, జి అంజమ్మ, క్రిస్టియానమ్మ, సురేష్, పి కన్నబాబు, దత్తు తదితరులు మాట్లాడారు. ఏలూరు జిల్లా కేంద్రమైన ఏలూరులో 100 పడకలతో ఈఎస్ఐ ఆసుపత్రిని నిర్మించాలని అలాగే మినిమం వేజ్... బోర్డును తక్షణమే ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సమావేశం తీర్మానించింది.

## భిక్షాటన చేస్తున్న పిల్లలను పాఠశాలలో చేర్పించిన ఉపాధ్యాయుడు..!



**కోడూరు, జూలై 23 (వార్తాప్రభ) :** ప్రధాన రహదారులు వెంబడి, దుకాణాల వద్ద భిక్షాటన చేస్తున్న యస్టీ పిల్లలను ఉల్లిపాలెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కాశీభొట్ల నాగభూషణం పాఠశాలలో చేర్పించారు. కోడూరు వంతెన సెంటర్లో టీ స్టాల్ వద్ద భిక్షాటన చేస్తున్న యానాది పిల్లలు సామ్రాజ్యం,మంగయ్య,బాలకోటయ్య,లను నాగభూషణం గమనించి వారి నివాస ప్రదేశాన్ని తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి పిల్లల తాతయ్యతో మాట్లాడారు. వారి అనుమతితో కోడూరు జడ్పీ హెచ్ స్కూల్లో చేర్పించినట్లు నాగభూషణం తెలిపారు.

## ఏ.పీ,జి.ఎల్.ఐ సమస్యలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలి...

● డెమొక్రటిక్ పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షుడు డి.శ్రీను



**విజయవాడ,జూలై 23 (వార్తాప్రభ) :** రాష్ట్ర వ్యాప్తంగా ఏ.పీ,జి.ఎల్.ఐ ప్రవేశపెట్టిన ఆన్ లైన్ విధానంలోని సాఫ్ట్ వేర్ లో లోపాలు ఉన్నాయని ఎ.పి,జి. ఎల్.ఐ. ఫైనల్ పేమెంట్స్ మరియు లోన్స్ చెల్లింపులలో విపరీతమైన జాప్యం జరుగుతుందని జాప్యాన్ని అరికట్టటానికి తగిన చర్యలు తీసుకోవాలని డెమొక్రటిక్ పిఆర్టియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి.శ్రీను మంగళ వారం విజయ వాడ (మంగళగిరి) లో ఎపి,జి.ఎల్.ఐ కేంద్ర కార్యాలయంలో డైరెక్టర్ ఆఫ్ ఏపీ జి .ఎల్.ఐ, రెడ్డి శ్రీనివాస్ ని కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఏపీ,జి.ఎల్.ఐ, పరంగా ముఖ్యంగా రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయుల యొక్క ఫైల్స్ అధిక సంఖ్యలో పెండింగ్ లో ఉన్నాయని వాటిని పరిష్కరించడానికి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అదేవిధంగా ఏపీ,జీ.ఎల్.ఐ. సమస్యల వివరాలను ఎప్పటికప్పుడు తెలియజేసే విధంగా ఎస్.ఎం.ఎస్ మెసేజ్ సిస్టమును వాడుకు లోనికి తేవాలని కోరారు. దీనిపై డైరెక్టర్ రెడ్డి శ్రీనివాస్ సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా డెమొక్రటిక్ పిఆర్టియు అధ్యక్షులు శుభ జ్ఞానేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ
హైదరాబాద్

# రోడ్డు పనులను పరిశీలించిన కమిషనర్, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు



**దుండిగల్ జూలై 23 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్ లో మిషన్ భగీరథ నూతన పైప్ లైన్ ను గత కొన్ని రోజులుగా నిర్మిస్తున్నారు దాని వల్ల రోడ్డు పూర్తిగా పాడవుతుంది. గ్రామంలో ప్రతి రోజు నిత్యం కొన్ని వందల స్కూల్ బస్సులు తిరగడం ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని మున్సిపల్ కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, కమిషనర్, ఏఈ, హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి అధికారులతో కలిసి గ్రామంలోని రోడ్లను పరిశీలించి వెంటనే నూతన రోడ్డును వేసేలా ప్రతిపాదించారు. భౌరంపేట్ లోని మల్లన్న గుడి వద్ద నుండి డిపిఎస్ స్కూల్ వరకు నూతన రోడ్డును నిర్మిస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ, కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు బెంబడి బుచ్చిరెడ్డి, యస్.వి.సురేందర్ రెడ్డి, మురళీ యాదవ్, పీసరి క్రిష్ణ రెడ్డి, సరుగారి జీవన్ రెడ్డి, వెంకటేష్ ముదిరాజ్, హెచ్.ఏం.డబ్లు.ఎస్ మేనేజర్ సౌమ్య, ఏఈ ప్రవీణ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చదనం పెంపొందించాలి ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలి

## - ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్



**కుత్బుల్లాపూర్ జూలై 23 (వార్తాప్రభ)** : జీడిమెట్ల డివిజన్ ప్రసూన నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో తెలంగాణ జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కె.నాగేంద్రబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక కాలనీవాసులు, సిద్ధార్థ స్కూల్ విద్యార్థులతో కలిసి మొక్కలను నాటారు. అనంతరం ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతతో చెట్లను నాటి సంరక్షిస్తే పచ్చదనం పెంపొందుతుందని, ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎల్లా గౌడ్, విజయ హరీష్, కాలే గణేష్, సంజీవ్, ప్రసూన నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాంచందర్, ప్రధాన కార్యదర్శి సిద్దులు గౌడ్, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సాగర్ రెడ్డి, సుబ్బారావు, జి. రమేష్, సత్యనారాయణ, నారాయణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నదిలో గల్లంతైన యువకుని మృతదేహం లభ్యం..

**ఆదిలాబాద్ జులై 23 ( వార్త ప్రభ )**. పెన్ గంగా నదిలో సోమవారం మధ్యాహ్నం గల్లంతైన ఆదిలాబాద్ రూరల్ మండలంలోని చందా-(టీ) గ్రామానికి చెందిన యువకుడు కొంతం శివ (20) మృతదేహం మంగళవారం లభ్యమయింది. డిడిఆర్ఎఫ్ బృందం మృతదేహం కోసం సోమవారం సాయంత్రం వరకు గాలింపు చర్యలు చేపట్టిన ఆచూకీ లభించలేదు. అయితే మంగళవారం ఉదయము శివమృతదేహం పెన్ గంగా పరిసర ప్రాంతాల్లో ఒడ్డుకు చేరి ఉండడాని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు.

**IN THE COURT OF THE HON'BLE CIVIL JUDGE (SENIOR DIVISION) AT VIJAYAWADA**
**I.A. No. 741/2022**
**In**
**I.A. No. 554/2018**
**In**
**O.S. No. 623/2006**

Between :-
Matangi Ankoji ... Plaintiff
And
Matangi Yesobu And Others ... Defendants

To (R - 11): Matangi Sirisha, D/o. Late Venkateswara Rao, R/o. D.No.2-62/1, Kondapalli Village, Ibrahimpatnam Mandal, N.T.R. District.
To (R - 13): Matangi Rani, W/o. Late Samuel, R/o. D.No.61-3110/1, Kobbari Thota, Krishna Lanka, Vijayawada, N.T.R. District.
To (R-14) : Matangi Pavan Kumar, S/o. Late Samuel, R/o. D.No.61-3110/1, Kobbari Thota, Krishna Lanka, Vijayawada, N.T.R. District.
To (R-15) : Matangi Ravi, S/o. Late Samuel, R/o. D.No.61-3110/1, Kobbari Thota, Krishna Lanka, Vijayawada, N.T.R. District.
To (R-16) : Matangi Rajani, W/o. Chatla Vijay, D/o. Late Samuel, R/o. D.No.61-3110/1, Kobbari Thota, Krishna Lanka, Vijayawada, N.T.R. District.

పై నెంబరు దావా నందు శ్రీ కోర్టు వారు తమకు ఎన్నిసార్లు నోటీసులు పంపించినా, తమరు తీసుకోనందున, శ్రీ కోర్టు వారు ది. 04-07-2024వ తేదీన పత్రికా ముఖముగా నోటీసులు జారీ చేయుటకు ఆర్డరు జారీ చేసి యున్నారు. కావున తమరు ది. 01-08-2024 తేదీ ఉదయం గం. 10-30 ని.లకు మీరు గాని లేక మీ తరఫున న్యాయవాది గారు గాని హాజరు అయ్యి తమ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యడల శ్రీ కోర్టు వారు పై ఉదహరించిన పిటీషన్ తమ పరోక్షమున తీర్మానించెదరు.

**వాయిదా తేది : 01-08-2024**

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
వాది తరపు అడ్వకేట్,
ఇట్లు
**K.V. Sambasiva Rao**
పిటీషనర్ తరపు అడ్వకేట్
కంకిపాడు, కృష్ణా జిల్లా.
Cell : 9346211686
23-7-2024

**IN THE COURT OF THE HON'BLE CIVIL JUDGE (SENIOR DIVISION) AT VIJAYAWADA**
**I.A. No. 740/2022**
**In**
**I.A. No. 554/2018**
**In**
**O.S. No. 623/2006**

Between :-
Matangi Ankoji ... Plaintiff
And
Matangi Yesobu And Others ... Defendants

To (R - 13): Matangi Rani, W/o. Late Samuel, R/o. D.No.61-3110/1, Kobbari Thota, Krishna Lanka, Vijayawada, N.T.R. District.
To (R-14) : Matangi Pavan Kumar, S/o. Late Samuel, R/o. D.No.61-3110/1, Kobbari Thota, Krishna Lanka, Vijayawada, N.T.R. District.
To (R-15) : Matangi Ravi, S/o. Late Samuel, R/o. D.No.61-3110/1, Kobbari Thota, Krishna Lanka, Vijayawada, N.T.R. District.
To (R-16) : Matangi Rajani, W/o. Chatla Vijay, D/o. Late Samuel, R/o. D.No.61-3110/1, Kobbari Thota, Krishna Lanka, Vijayawada, N.T.R. District.

పై నెంబరు దావా నందు శ్రీ కోర్టు వారు తమకు ఎన్నిసార్లు నోటీసులు పంపించినా, తమరు తీసుకోనందున, శ్రీ కోర్టు వారు ది. 04-07-2024వ తేదీన పత్రికా ముఖముగా నోటీసులు జారీ చేయుటకు ఆర్డరు జారీ చేసి యున్నారు. కావున తమరు ది. 01-08-2024 తేదీ ఉదయం గం. 10-30 ని.లకు మీరు గాని లేక మీ తరఫున న్యాయవాది గారు గాని హాజరు అయ్యి తమ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యడల శ్రీ కోర్టు వారు పై ఉదహరించిన పిటీషన్ తమ పరోక్షమున తీర్మానించెదరు.

**వాయిదా తేది : 01-08-2024**

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
వాది తరపు అడ్వకేట్,
ఇట్లు
**K.V. Sambasiva Rao**
పిటీషనర్ తరపు అడ్వకేట్
కంకిపాడు, కృష్ణా జిల్లా.
Cell : 9346211686
23-7-2024

# వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్

## ■ జిల్లా అధ్యక్షులు కేవి రంగా కిరణ్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 23:(వార్తా ప్రభ ప్రతినిధి)** వార్తా ప్రభా (ప్రతినిది) కొత్తగూడెం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సారధ్యంలో మొదటి సారి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ వికసిత భారత్ లక్ష్యంగా ఉందని బీజేపీ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు కేవి రంగాకిరణ్ అన్నారు. భారత దేశాన్ని ప్రపంచంలో మూడో ఆర్థిక వ్యవస్థగా నిలిపేందుకు అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా బడ్జెట్ లో కేటాయింపులు చేయడం జరిగిందని రంగాకిరణ్ తెలిపారు. ఈ బడ్జెట్ లో ముద్ర రుణాల పరిమితిని 10 లక్షల నుండి 20 లక్షల వరకు పెంచడం జరిగిందని, నూతనంగా ఉద్యోగాల్లో చేరే యువతకు కేంద్ర ప్రభుత్వం 15వేల ప్రోత్సాహకం అందించడం కోసం నిధులు బడ్జెట్ లో కేటాయించడమే కాకుండా మౌలిక సదుపాయాల కల్పన, ఉపాధి, నైపుణ్యం, సమగ్ర వనరుల అభివృద్ధి, పట్టణ అభివృద్ధి వంటి రంగాలకు భారీగా నిధులు కేటాయించారని ఆయన హర్షం వ్యక్తం చేశారు. నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నరేంద్ర మోదీ ప్రభుత్వం పని చేస్తుందని అని తెలిపారు. అదే విధంగా భారీగా ప్రధాన మంత్రి అవాస యోజన ద్వారా ఇండ్లు, గ్రామీణ సడక్ యోజన ద్వారా గ్రామాల్లో రోడ్ల నిర్మాణం కోసం నిధులు కేటాయించారని ఆయన హర్షం వ్యక్తం చేశారు

# ఏఐజి ఆసుపత్రి నుంచి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి డిశ్చార్



**హైదరాబాద్/ఎల్బీనగర్,జులై 23 (వార్తాప్రభ):** ఏఐజి ఆసుపత్రి నుంచి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పూర్తి ఆరోగ్యంతో డిశ్చార్జ్ అయ్యారు. గత వారం రోజుల క్రితం ఆయన తీవ్ర అనారోగ్యానికి గురి కావడంతో వెంటనే ఏఐజీ హాస్పిటల్ లో చికిత్స పొందారు. ఈ క్రమంలో మాజీ మంత్రి కేటీఆర్ మరియు పలువురు ప్రముఖులు కూడా ఆయన్ను పరామర్శించారు. ఎమ్మెల్యే పూర్తి ఆరోగ్యంతో ఆసుపత్రి నుంచి డిశ్చార్జి కావడంతో ఆయన అభిమానులు సంతోషిస్తున్నారు. ఎమ్మెల్యే ను వారి నివాసంలో హనుమాన్ టెంపుల్ ధర్మకర్త మధు సాగర్, రోహిత్ ,కృష్ణ సాగర్ లు కలిశారు.

# జాతీయ రహదారిపై బారికేట్లు ఏర్పాటు..

## - రోడ్ల భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలి - సీఐ ఇంద్రసేనారెడ్డి




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 23:(వార్తా ప్రభ ప్రతినిధి)** జూలూరుపాడు మండలంలో రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని జూలూరుపాడు సీఐ ఇంద్ర సేన రెడ్డి తెలిపారు ఖమ్మం- భద్రాచలం జాతీయ రహదారిపై జూలూరుపాడు పోలీసులు బారికేట్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ ఇంద్ర సేన రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ పాటించాలని పోలీసులకు సహకరించాలన్నారు. జాతీయ రహదారికి ఇరువైపులా డ్రైనేజ్ కాలువలపై నిర్మించిన రేకుల షెడ్లు, నేమ్ బోర్డులను తొలగించాలని తెలిపారు. నిబంధనలు పాటించని దుకాణాల యజమానులపై చర్యలు తీసుకోవడం తప్పదన్నారు. రద్దీగా ఉండే ప్రాంతాలను గుర్తించి బారికేట్లను కూడా ఏర్పాటు చేసినట్లు వివరించారు. జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్న నేపథ్యంలో ముందస్తుగా ఈ చర్యలు చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలకు తావివ్వకుండా, సురక్షిత ప్రయాణం జరిగేందుకు జూలూరుపాడు ప్రజలు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. వారి వెంట జూలూరుపాడు సబ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# "భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు"



**అడ్డగూడూరు: జూలై23 ( వార్త ప్రభ )** అడ్డగూడూరు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా భారీ కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి , బాణాసంచా కాల్చి ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అడ్డగూడూర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు పూలపల్లి సోమిరెడ్డి, వల్లంబట్ల రవీందర్,, నిమ్మనగోటి జోజి, మాజీ సర్పంచ్ మంద రామచంద్రయ్య ,గూడెపు పాండు, మత్యాస్ రెడ్డి, నాగులపల్లి రమేష్, ముస్కు బిక్షం రెడ్డి, మెడబోయిన శ్రీను, మహిళ నాయకురాలు పనుమటి దుర్గ, రవీంద్ర చారి, చిప్పలపల్లి పరశురాం, రాచకొండ శ్రీను, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చేడే మహేందర్, కప్పల రాజేష్, గూడెపు నాగరాజు, చేడే అంబేద్కర్, మారిశెట్టి మల్లేష్, సూరారం నవీన్, పూలపల్లి రాజశేఖర్ రెడ్డి, బండారి నవీన్, శ్రావణ్, గండెల రవి, పరిగెల మహేష్, సమీర్, బండి మహేష్, జోగు మధు, పయ్యావుల సాయి, నిమ్మనగోటి భాను, మందుల వెంకటేష్, శ్రీకాంత్, సోమశేఖర్, మహేష్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాటేడు గ్రామంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం



**తొర్రూర్ జూలై 23 (వార్తా ప్రభ)**మండలంలోని మాటేడు గ్రామపంచాయతీ పరిధిలోని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏ సి డి పి ఓ ఇందిరమ్మ హాజరు కావడం జరిగింది. మంగళవారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఉన్న పిల్లలందరినీ అంగన్వాడి సెంటర్లకు పంపించాలని ఆమె కోరారు. గ్రామంలో ఉన్న పిల్లల తల్లిదండ్రులు, ప్రభుత్వం ప్రవేశపెట్టేన ప్రీ స్కూల్ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పిల్లలకు ఆటపాటల ద్వారా విద్యను అందించడమే అంగన్వాడి యొక్క లక్ష్యం అని అన్నారు. అనంతరం బొంతు పల్లి అంగన్వాడి సెంటర్లో ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి ఈ స్కూల్ యూనిఫార్మ్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలోసెక్టార్ సూపర్వైజర్ జలగం.సునీత గ్రామపంచాయతీ కార్యదర్శి, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే దేశ ప్రగతికి మూల స్తంభాలు

**మందమర్రి జూలై 23 (వార్తా ప్రభ)**విద్యార్థులే దేశ ప్రగతికి మూల స్తంభాలు అని మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి తెలిపారు మంగళవారం పట్టణంలోని అంగడి బజార్ ప్రాథమిక పాఠశాలలో శ్రీ వచ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలోవిద్యార్థులకు నోటుబుక్కులు పెన్నులు పెన్సిళ్లు ఇతర విద్యాసామాగ్రి పంపిణీ కి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యా రు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించే పాఠాలను చక్కగా నేర్చుకొని మంచి ఫలితాలు సాధిస్తూ పాఠశాల పేరు నిలబెట్టాలన్నారు అంతే కాకుండా తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని ఏమాత్రం నమ్ము చేయవద్దని చెప్పారు. విద్యతోనే విషయ పరిజ్ఞానం పెరుగుతుందని పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

## –శాసనసభ్యులు అరికపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,జూలై 23 (వార్తాప్రభ):**ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందిస్తున్నారని తల్లిదండ్రులు తమపిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్చాలని ఎమ్మెల్యే గాంధీ సూచించారు. మంగళవారం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ కాలనీలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ లను అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని,తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని,సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మస్తాన్ వలీ,కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయినేనీ చంద్రకాంత్ రావు, హరినాథ్,లక్ష్మీ నరసయ్య, సత్యనారాయణ,శ్యామ్ రావు, చంద్రమోహన్,దుర్గ, సురేష్,ఎర్ర లక్ష్మయ్య, శివ సాగర్,రాచాల శీను, సోములు,రావు,కేబుల్ రమేష్,పంతులు,భాస్కర్, రాజుమల్లన్న,యాదగిరి,శంకర్ గౌడ్,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ కు మళ్ళీ మొండిచేయి

## – బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 23:(వార్తా ప్రభ ప్రతినిధి )**కొత్తగూడెంలి: నేడు ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ కు మళ్ళీ మొండిచేయి చూపారని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ విమర్శించారు. మంగళవారం బడ్జెట్ పై స్పందించిన ఆయన మాట్లాడుతూ ఆంధ్రాలో వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక నిధులు ఇచ్చారు..మరి తెలంగాణలో ఉన్న పది వెనుకబడిన జిల్లాలకు నిధులు ఎందుకు ఇవ్వలేదు. ఎన్నో ఏళ్ళుగా ఊరిస్తున్న బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ,కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఉసేలేదన్నారు. ఐటిఐఆర్,ఐసర్,నవోదయ విద్యాలయాలు ఇవ్వలేదని,గిరిజన విశ్వవిద్యాలయం పేరుకే ఏర్పాటు చేశారని,తెలంగాణలోని ఒక్క ప్రాజెక్టుకు కూడా జాతీయ హెూదా కల్పించలేదని పునర్విభజన చట్టంలోని హామీలను ప్రస్తావించలేదని,బడ్జెట్ లో తెలంగాణ పేరు కూడా ప్రస్తావించలేదని,తెలంగాణకు బడ్జెట్ లో కేంద్రం ఇచ్చింది గుండుసున్నా అన్నారు.

# వాసవి స్కూల్ యాజమాన్యం సహకారంతో 70 వేల రూపాయలతో ఐదు సీసీ కెమెరాలను ఏర్పాటు

**కామారెడ్డి, జూలై 23 (వార్తా ప్రభ)**కామారెడ్డి పట్టణంలో ఉన్న అశోక్ నగర్ కాలనీ రైల్వే గేట్ సమీపంలో వాసవి స్కూల్ యాజమాన్యం సహకారంతో దాదాపు 70 వేల రూపాయలతో ఐదు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కెమెరాలను ఈరోజు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వాసవి స్కూల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఇదేవిధంగా మిగతా దాతలు కూడా సహకరించి సీసీ కెమెరాల సహకరించాలని పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. వందమంది ఉన్న ఒకటే ,ఒక్క సిసి కెమెరా చాలా అంతా ముఖ్యమని ఇదేవిధంగా , ప్రైవేట్ పాఠశాలలో ముఖ్యంగా సీసీ కెమెరా పెట్టుకోవాలని పెట్టుకోవాలని కోరారు పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి.

**IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA**
**O.S.No. 1844/2023**

Between :-
Gujjarlapudi Rajeev Babu,
Rep. by GPA Holder
Chunchu Kondaiah ... Plaintiff
And
1. Masanam Hari Krishna
2. Dondapati Papaiah
3. Dondapati Renukha
4. Kantipudi Ratna Rao ... Defendants

To
**Defendant Nos. 1 to 4 :**
1. Masanam Hari Krishna, S/o. Chinna Somaiah, Aged About 38 Years, R/o. D.No. 75-10-1A, SBH Road, Kamakoti Nagar, Bhavanipuram, Vijayawada City, NTR District.
2. Dondapati Papaiah, S/o. Subba Rao, Aged About 27 Years, R/o. D.No. 13-230, Gudivada, Krishna District.
3. Dondapati Renukha, W/o. Papaiah, Aged About 22 Years, R/o. D.No. 13-230, Gudivada, Krishna District.
4. Kantipudi Ratna Rao, S/o. Prasad Rao (Late), Aged About 57 Years, R/o. D.No. 76-13-14/B, Ekalavya Nagar, Kamakoti Nagar, Bhavanipuram, Vijayawada City, NTR District, Within the Jurisdiction of JCJC, Vijayawada.

Please take summons that the above said Suit case is filed against You on the file of the Principal Junior Civil Judge, Vijayawada is posted to 08-08-2024 for appearance of above named Defendants Nos. 1 to 4 of You. Nos. 1 to 5 of You All appear in Person or through an Advocate on 08-08-2024 by 10-30 A.M. before the above Court. Else, the matter will be decided in your absence

(By Order of the Court)
Paul Pydimukkala,
M. Kishore,
K.N. Raju,
Advocates
Vijayawada-3, Cell : 9989085279.
22-7-2024

**IN THE COURT OF THE XII ADDL. DISTRICT JUDGE AT VIJAYAWADA**
**M.V.O.P. No. 24/2024**

Between :-
Rayani Naveena ... Petitioner
And
Kakulavarapu Srinivasa Rao ... Respondent

To
**Respondent - 1**:
Kakulavarapu Srinivasa Rao, S/o. Subba Rao, 2nd Cross Road, SVN Colony, Near Park, Guntur, Guntur District.

పై నంబర్ పిటీషన్‌ను పిటీషనర్ తనకు రోడ్డు ప్రమాదములో తగిలిన గాయములకు నష్టపరిహారం కోరుచు పై పిటీషన్‌ను దాఖలు చెయ్యగా సదరు ఒకటవ రెస్పాండెంట్ ఐన మీ యొక్క హాజరు నిమిత్తము శ్రీ కోర్టు వారు ది. 29-08-2024నకు వాయిదా వేసి యున్నారు. కావున ది. 29-08-2024న ఉదయం గం. 10-30 నిమిషాలకు మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ పై కోర్టు వారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పరోక్షంగా తీర్మానించబడును.

(By Court Order)
B. Surya Prakasa Rao
Advocate
Vijayawada, Cell : 9849695243
22-7-2024

# ఎడిటోరియల్

## పోలవరం విషయంలో క్లారిటీ మిస్ అయిందా ?

పోలవరం జాతీయ ప్రాజెక్ట్. పదేళ్ళుగా అది ఇంకా అలాగే ఉంది. కేంద్రంలో మూడవసారి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. బడ్జెట్ లో పోలవరం ప్రస్తావన కూడా ఉంది. అయితే పోలవరం విషయం చూస్తే గత పదేళ్ళుగా కేంద్రం ఇచ్చినది 15 వేల 147 కోట్ల రూపాయలు.మాత్రమే అన్నది ఇక్కడ గుర్తు పెట్టుకోవాలి. ఇవి కూడా కేంద్రం అధికారికంగా ప్రకటించిన లెక్కలే.అది కూడా రాష్ట్ర ప్రభుత్వం ముందు ఖర్చు చేసిన తరువాత కేంద్రం రీ ఎంబర్స్ మెంట్ చేస్తుంది. అయితే 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో పోలవరం త్వరితగతిన పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి అవసరం అయిన సహకారాలు అందిస్తామని చెప్పారు.పోలవరానికి పదేళ్ళలో ఇచ్చినదే చూస్తే పాత అంచనాల కంటే నాలుగవ వంతుగా ఉంది. చంద్రబాబు సీఎం అయ్యాక పోలవరం అంచనాలు మళ్లీ పెరిగాయని చెప్పారు. డెబ్బై వేల కోట్ల రూపాయలు దాకా కావచ్చు అని కూడా అన్నట్లుగా చెబుతున్నారు.మరి పోలవరం తొందరగా పూర్తి చేయాలంటే ప్రతీ ఏటా కనీసం ఇరవై వేల కోట్ల రూపాయలు అయినా కేంద్రం ఉదారంగా ఇవ్వాలి. రాష్ట్రం ముందు ఖర్చు పెట్టి ఆ మీదట రీఇంబర్స్మెంట్ కింద ఇస్తామంటే ఇది తాత్సారం అవుతుంది, నిధులు కూడా సమయానికి రావు అని అంటున్నారు.పోలవరం విషయంలో అతి పెద్ద ఖర్చు అన్నది నిర్వాసితులకు పునరావాసం మీదనే పెట్టాల్సి ఉంటుంది. అది మొత్తం ఖర్చులో డెబ్బై శాతంగా ఉంటుంది. దాంతో పోలవరం విషయంలో పూర్తి నిధులను తామే ఇస్తామని నిర్వాసితుల ప్యాకేజీతో సహా అని కేంద్రం స్పష్టంగా చెబితే బాగుండేది. అలా కాకుండా పోలవరం తొందరగా పూర్తికి పూచీకత్తు అని చెబితే అది ఎన్నాళ్ళకు పూర్తి అవుతుంది అన్న సందేహాలు వస్తాయి.పోలవరం విషయంలో డెడ్ లైన్ పెట్టాలి, యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి. ఇప్పటి నుంచి కనీసం మూడేళ్లలో అయినా పూర్తి చేయడానికి కేంద్రం పూచీకత్తు పడాలి. అలా కాకుండా పోలవరం పూర్తికి సహకరిస్తామంటే అందులో అస్పష్టతనే కనిపిస్తోంది అని అంటున్నారు. పోలవరం నిజానికి జాతీయ ప్రాజెక్ట్. పదేళ్ల పాటు కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉంది. అది ఏనాడో పూర్తి కావాల్సి ఉంది.నిర్వాసితుల పునరావాస ప్యాకేజీ విషయంలోనే తేడాలు వస్తున్నాయని అంటున్నారు. అంతే కాదు 2014 నాటి అంచనాలకే కట్టుబడి ఉంటామని కేంద్రం ఆలోచిస్తోందని కూడా వార్తలు వచ్చాయి. ఇక ఏపీలో కొత్త ప్రభుత్వం అయితే తాజాగా మరోసారి అంచనాలు వేసి కేంద్రానికి పంపాలనుకుంటోంది. ఆ మొత్తం ఇబ్బడి ముబ్బడిగా పెరిగేదే తప్ప తగ్గేది కాదు. అందువల్ల పోలవరం విషయంలో ఒక క్లారిటీతో కూడిన ప్రకటన రావాలని అంతా కోరుకుంటున్నారు. పోలవరం పూర్తి అయితే కేంద్ర ఆర్థిక మంత్రి అన్నట్లు భారత ఆహార భద్రతకు భరోసాగా ఉంటుందన్నది సత్యం.ఈ విషయంలో అమరావతికి 15 వేల నిధులను ఈ ఆర్థిక సంవత్సరంలో ఇస్తామని చెప్పినట్లుగానే స్పష్టంగా ప్రకటన చేస్తే బాగుంటుందని అంటున్నారు. ఇపుడున్న పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం తానుగా ఖర్చులు పెట్టి ఆ మీదట కేంద్రం నుంచి రీ ఎంబర్స్ మెంట్ తీసుకోలేదు. రాష్ట్రం ఎంత పెట్టాలనుకున్న అయిదు వేల కోట్లకు మించేది ఉండదు. అలా అనుకుంటే మరో దశాబ్దం గడచినా పోలవరం పూర్తి అయ్యే ప్రసక్తే ఉండదు అంటున్నారు. మరి ఈ విషయంలో కేంద్రం ఎలాంటి స్పష్టత ఇస్తుందో చూడాల్సి ఉంది అని అంటున్నారు. అపుడే పోలవరం విషయంలో కేంద్రం వరం ఇచ్చినట్లుగా భావించవచ్చు అని కూడా అంటున్నారు.

## ఆర్కే కళాశాల లో అలనాటి రామచంద్రుడు మూవీ టీం సందడి




**ఇబ్రహీంపట్నం జూలై 23(వార్తా ప్రభ ప్రతినిధి):-** మండల పరిధిలోని కేతనకొండ ఆర్కే ఇంజనీరింగ్ కళాశాల లో మంగళవారం నాడు అలనాటి రామచంద్రుడు సినిమా టీం సందడి చేసింది. త్వరలో విడుదల కానున్న సినిమాను ప్రచారంలో భాగంగా కళాశాల విద్యార్థిని విద్యార్థులతో కొద్ది సేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మూవీ హీరో కృష్ణ వంశీ, హీరోయిన్ మోక్ష, డైరెక్టర్ చిలుకూరి ఆకాష్ రెడ్డి, నటీనటులు పాల్గొన్నారు. సినిమా ట్రైలర్ ను ప్రదర్శించారు. అనంతరం హీరో హీరోయిన్లు చేసిన డాన్స్ ఆకట్టుకుంది. ఆగష్ట్ రెండో తేదీన ప్రపంచ వ్యాప్తంగా మూవీని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా తమ సినిమాని చూసి విజయవంతం చేయాలని కోరారు. ఈ అవకాశాన్ని కల్పించిన ఆర్కే కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ ఎమ్ ఎమ్ కొండయ్య కి, సెక్రటరీ ఎమ్ మహేంద్ర నాథ్ కి, ప్రిన్సిపాల్ కె. రామకృష్ణయ్య కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అమ్మ చెప్పిన సుద్దులు



నియంత్రణే ముఖ్యము
దాటరాదు హద్దులు
ప్రశాంతతే సౌఖ్యము
కలిగియున్న భాగ్యము
గొప్ప వారు పెద్దలు
గౌరవానికర్హులుజి
ఇంటిలోన ఉంటే
పల్లవించు శుభములు
పదే పదే గొడవలు
నెమ్మదికి విఘాతము
చెరుపు చేయు దుష్టులు
అశాంతికి కారణము
నీతి లేని మనుషులు
భీతి లేని మృగములు
అట్టి వాటికి దూరము
ఉంటేనే క్షేమము

**-గద్వాల సోమన్న**
9966414580

## భారతీయమజ్దూర్ సంఘ్ వ్యవస్థాపక దినోత్సవం

**జగ్గయ్యపేట జులై 23 (వార్తప్రభ)**విశాఖపట్టణం స్టీల్ ప్లాంట్ జగ్గయ్యపేట లైమ్ స్టోన్ మైన్స్ జగ్గయ్యపేట నందు ఘనంగా భారతీయమజ్దూర్ సంఘ్ వ్యవస్థాపక దినోత్సవం దేశభక్త కార్మికుల,సమాజ హితం,పరిశ్రమ హితం,కార్మిక హితం ధ్యేయముగా, కార్మికుల చేత ,కార్మికుల కొరకు, రాజకీయ పార్టీల ప్రవేయం లేకుండా ,కార్మికులే నాయకత్వంతో పనిచేసే కార్మిక అఖిల భారతీయ సంస్థ ,భారతీయ మజ్దూర్ సంఘ్ ,70 వ సంస్థాపక దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని భారతీయ మజ్దూర్ సంఘ్ నాయకులు పేర్కొన్నారు. రామచంద్రనాయక్ కార్యదర్శి హేమానాయక్ వర్కింగ్ ప్రశిడెంట్, మన్నె శ్రీనివాసరావు మరియు నాయకులు కార్మికులు పాల్గొన్నారు,



# ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకోండి

■ విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ డాక్టర్ ఏ మహేష్

**విజయవాడ పశ్చిమ జులై 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ డాక్టర్ ఏ మహేష్ తన పర్యటనలో భాగంగా మంగళవారం ఉదయం లయోలా కాలేజీ రోడ్, ఎన్టీఆర్ కాలనీ రోడ్, భాను నగర్, కేదరాశ్వర్ పేట ప్రాంతాలలో పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ముందుగా నాలుగో డివిజన్ లయోలా కాలేజ్ రోడ్డు దగ్గర తీసి ఉన్న సెల్ఫ్ ని గమనించి, మేజర్ డ్రైన్ లలో కానీ సైడ్ డ్రైనలలో కానీ సిల్ట్ తీసిన వెంటనే ఆలస్యం చేయకుండా ఆ సిల్ట్ వ్యర్థాలను తీసివేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అలాగే ఎన్టీఆర్ కాలనీ రోడ్డు పర్యటించి అక్కడ రోడ్లపై నిలిచి ఉన్న వాహనాలను గమనించి రోడ్ల పైన ఎటువంటి వాహనాలు పెట్టి ప్రజలకు ఇబ్బంది కలగకుండా వారి వారి పార్కింగ్ ప్రదేశాలలోనే వాహనాలు పార్క్ చేసేలా చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. సెయింట్ జోన్స్ స్కూల్ ఎన్టీఆర్ కాలనీ దగ్గర అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పైప్ లీకేజ్ గమనించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు తర్వాత 28వ డివిజన్ భాను నగర్ లో ఉన్న జి వి ఎస్ శాస్త్రి పార్క్, పరిశీలించారు అక్కడ ఎండిపోయిన చెట్టును గమనించి వెంటనే ఆ చెట్టుని తీసేటట్టుగా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ కి ఆదేశాలు ఇచ్చారు. అక్కడ పారిశుద్ధ్యం మెరుగుపరచాలని వ్యర్థాలను వెంటనే తొలగించాలని సానిటరీ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. తదుపరి 34 డివిజన్, ఫ్రూట్ మార్కెట్, కేదారేశ్వరపేట పర్యటించి పబ్లిక్ టాయిలెట్స్, డ్రైన్లు, శానిటేషన్ మెరుగుపరచాలని అక్కడున్న ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకొనేటట్టుగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.





# ఆంధ్ర రాష్ట్ర ప్రజలు కలలుగన్న అభివృద్ధి కేంద్ర బడ్జెట్ తోసాకారం

■ కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్



**కనిగిరి జూలై 23 వార్తా ప్రభ ప్రతినిధి** ఆంధ్రప్రదేశ్ చరిత్రలో రాష్ట్రానికి మంగళవారం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో నిధుల కేటాయింపు పై కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. 15 వేల కోట్లతో అమరావతి రాజధాని నిర్మాణం, త్వరలోనే పోలవరం పూర్తి చేస్తామని, రాష్ట్రంలోని రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ప్రకాశం జిల్లా ను అభివృద్ధి చేస్తామని కేంద్ర మంత్రివర్యులు నిర్మల సీతారామన్ పార్లమెంట్లో ప్రసంగించడం పట్ల పార్లమెంట్లో హర్షద్వానాలతో సభ దద్దరిల్లిందని దారపనేని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు కలలుగన్న రాజధాని, అభివృద్ధికి తన వంతు కృషిచేసిన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారని ఆయన తెలిపారు. డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల శంఖారావం కనిగిరి నుండి పూరించిన చంద్రబాబు నాయుడు పశ్చిమ ప్రాంతం లో వెనుకబడ్డ కనిగిరి ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉంటానని చెప్పిన మాట నిలబెట్టుకున్నారని దారపనేని గుర్తు చేశారు. ఈ సందర్భంగా రాయలసీమలోని మూడు జిల్లాలు, ఉత్తరాంధ్రలోని మూడు జిల్లాలతో పాటు ప్రకాశం జిల్లా ను ప్రత్యేక ప్యాకేజీతో అభివృద్ధి జరుగుతుందని, అందులో భాగంగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సారధ్యంలో కనిగిరి ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని, కనిగిరి ప్రాంత అభివృద్ధే ఉగ్ర నరసింహారెడ్డి లక్ష్యమని దారపనేని పేర్కొన్నారు.

# జగన్ అగౌరవగా మాట్లాడిన ఆ పోలీస్ అధికారికి క్షమాపణ చెప్పాలి

■ శవరాజకీయాలు జగన్మోహన్ రెడ్డి అలవాటు ■ తెలుగుదేశం పార్టీపై బురద జల్లడం జగన్మోహన్ రెడ్డి మానుకోవాలి ■ విజయవాడ తెదేపా పార్లమెంట్ కార్యదర్శి కొట్టేటి హనుమంతురావు



**విజయవాడ పశ్చిమ జులై 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వైసిపి అధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి కి అసెంబ్లీ లోకి నిబంధనల ప్రకారం శాసనసభ్యులు ప్లకార్డులు, జెండాలు, నలువు రంగు కండువాల్లాంటివి వాటిని తీసుకువస్తే అనుమతించరనే విషయం తెలియకపోవటం విడ్డూరంగా వుందని టిడిపి విజయవాడ పార్లమెంట్ కార్యదర్శి, మాజీ ఫ్లోర్ లీడర్ కొట్టేటి హనుమంతురావు మండిపడ్డారు. అసెంబ్లీ దగ్గర జగన్ మోహన్ రెడ్డి పోలీసు ఇన్స్పెక్టర్ మధుసూదన్‌రావ్ ను బెదిరించటాన్ని, వినుకొండలో జరిగిన రషీద్ హత్యను రాజకీయ హత్యగా చిత్రీకరించేందుకు జగన్ ఆడుతున్న నాటకాలను ఖండిస్తూ గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. డ్యూటీలో వున్న పోలీస్ అధికారిపై బెదిరింపులకు పాల్పడిన జగన్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శాంతి విషయంలో వైసిపి ఎంపి వి.విజయసాయిరెడ్డి పై వస్తున్న ఆరోపణలు పక్కదారి పట్టించేందుకు జగన్ మీడియా ముందుకి వచ్చి డ్రామాలు ఆడుతున్నాడని విమర్శించారు. వినుకొండలో జరిగిన రషీద్ హత్యను రాజకీయ హత్యగా చిత్రీకరించేందుకు ప్రయత్నించి విఫలం కావటంతో వెంటనే అసెంబ్లీ దగ్గర ప్లకార్డులు, నల్లకండువాలతో కొత్త డ్రామాకి తెరదీశాడన్నారు. జగన్ తన ఎదుగుదల కోసం, శవాలతో రాజకీయం చేయటం అలవాటుగా మారిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతి, పోలవరం పై శ్వేత పత్రాలు విడుదల చేస్తే వాటిపై స్పందించని జగన్ తమ నాయకుడు సీఎం చంద్రబాబు పై బురద జల్లే కార్యక్రమం మానుకోవాలన్నారు. జగన్ చెబుతున్నట్లు జరిగిన 36 హత్యలకి సంబంధించి ఆధారాలు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. జగన్ హయంలోనే రాష్ట్రంలో శాంతి భద్రతలు లోపించాయని, టిడిపి ప్రభుత్వంలో లా అండ్ ఆర్డర్ సరిగ్గా పనిచేస్తుందని, అసాంఘిక శక్తులు అదుపులో వున్నాయన్నారు. వైసిపి ప్రభుత్వంలో మాజీ మంత్రులు చేసిన కుంభకోణాలు ఎక్కడ బయటపడతాయోనని, కొంతమంది అధికారులతో కలిసి ఫైల్స్ తగులబెట్టిస్తున్నారని, పోలీస్ విచారణలో అన్ని నిజాలు త్వరలో బయటపడతాయన్నారు. జగన్ తన తీరు మార్చుకోకపోతే ఈసారి ఆ పదకొండు సీట్లు కూడా దక్కవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షుడు ఎమ్.డి.ఇర్ఫాన్, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు డి.రవికుమార్ పాల్గొన్నారు.

# కాలువలో పడి బాలుడు మృతి

## తల్లికి కడుపుకోత మిగిల్చిన ఎన్ టి టి పి ఎస్ అధికారుల నిర్లక్ష్యం



**ఇబ్రహీంపట్నం జూలై 23(వార్తా ప్రభ ప్రతినిధి):-** ఇబ్రహీంపట్నం ఖిల్లా రోడ్డులో డాక్టర్ ఎన్టీటిపిఎస్ బూడిద కాలువలో పడి భూక్యా కుమార్, లక్ష్మిల కుమారుడు సిద్ధార్థ నాయక్ (3) మృతి చెందాడు. తల్లిదండ్రులు ఇంటి పనుల్లో ఉండగా బాలుడు ఇంటి బయట ఆడుకుంటున్నాడు. బాలుడు కనిపించకపోవడంతో వెతుకుతూ ఇంటి నుండి కొంత దూరంలో కాలువలో కనిపించడంతో బయటికి తీసి స్థానికంగా ఉన్న హాస్పిటల్ కి తీసుకెళ్లారు. అప్పటికే బాలుడు మృతి చెందారని వైద్యులు చెప్పడంతో తల్లిదండ్రులు శోకసముద్రంలో మునిగిపోయారు. అప్పటివరకు కళ్ళముందు ఆడుకుంటున్న బాలుడు అకస్మాత్తుగా విగత జీవిగా మారడంతో తల్లిదండ్రుల బాధ వర్ణానీతంగా ఉంది. డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ బూడిద చెరువు నుండి నిత్యం బూడిద నీటితో కాలువ ప్రవహిస్తుంది.కొన్నిసార్లు పైపులు పగిలి కాలువ ఉధృతంగా ప్రవహిస్తోంది.కాలువ ఉప్పొంగి రోడ్డు పైకి బూడిద నీరు వచ్చిన దాఖలాలు ఎన్నో.ఎన్నిసార్లు చెప్పినా దాని గురించి వీటీపీఎస్ పై అధికారులు స్పందించిన పాపాన పోలేదు.వారి నిర్లక్ష్యానికి ఇప్పుడు ముక్కుపచ్చలాలని పసి ప్రాణం బలైంది. సంఘటనా స్థలానికి చేరుకున్న వారు కాలువని చూస్తే ఆశ్చర్యపోతారు. ఈ కాలువ అంత ఉధృతి తగ్గి మామూలుగా దర్శనమిచ్చింది.అంటే వీటీపీఎస్ అధికారులు ఎంత స్వార్థంగా వ్యవహరిస్తున్నారు అర్థం చేసుకోవచ్చు.బాలుడిని ఎలాగో తిరిగి రాలేదు. వీటిపై అధికారులు తప్పకుండా బాలుడి మరణానికి పరిహారం చెల్లించాలని స్థానికు డిమాండ్ చేస్తున్నారు. ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# రాష్ట్ర,నగర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

■ మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు



**విజయవాడ పశ్చిమ జులై 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలోని విజయవాడ నగరంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు ఆకాంక్షించారు. మంగళవారం ఉదయం విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 46 వ,డివిజనులో శీత్లా భవాని భోనాల పండుగ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పై విధంగా అమ్మవారి ని వేడుకొన్నారు. ఈ వేడుకల్లో నగర మేయర్ శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి కూడా విశిష్ట అతిథిగా పాల్గొన్నారు.స్థానిక 46వ డివిజన్ లోని శ్రీ ముత్యాలమ్మ, శ్రీ కనకదుర్గ అమ్మవార్ల దేవస్థానంలో లంబాడి పేట కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన శీత్లా భవాని భోనాల పండుగ అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి తో పాటుగా , దేవాత్ మురళి నాయక్ , రవీంద్ర నాయక్ , లంబాడి పేట కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అల్ట్రాటెక్ ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు 5 ఎకరాల సాగుభూమిని ప్రభుత్వం అందించాలి

◆ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్.



**జగ్గయ్యపేట జులై 23 (వార్తప్రభ)**మండలంలోని బూదవాడ గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, జిల్లా సహాయక కార్యదర్శి పానెం ఆనందరావు, మండల వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కోటా కృష్ణ, భాస్కరరావు, బాలు, మూడవ కృష్ణ బృందం గ్రామంలో పర్యటించింది. ఈ సందర్భంగా ఇటీవల అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ ప్రమాదంలో చనిపోయిన నలుగురు కార్మిక కుటుంబాలు బాణావత్ స్వామి, ఆవుల వెంకటేష్, పరిటాల అర్జున్ రావు, బాణావత్ గోపి కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్ మాట్లాడుతూ అల్ట్రాటెక్ ప్రమాదంలో గాయపడ్డ మరో ఇద్దరు కార్మికులు ఇంకా కోలుకోని స్థితిలో ఉన్నారు. చనిపోయిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని వారి కుటుంబాలకు కనీసం మూడు ఎకరాల వ్యవసాయ సాగు భూమి ఇవ్వాలని, అదే విధంగా జాతీయ ఉపాధి హామీ పథకంలో పనులు కల్పించాలని, చేసిన పనులకు 8 వారాలు డబ్బులు ఇవ్వాలని, కూలి లేక ప్రజలు అలమటిస్తున్నారని ప్రభుత్వం జోక్యం చేసుకొని ఉపాధి కూలీల బకాయిలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని బృందం కోరింది. అదేవిధంగా గ్రామంలో కౌలు రైతులు సుమారు 60 మంది ఉన్నారు. వీరు ఒక్కొక్కరు 2 నుండి 3 ఎకరాలు భూమిని సాగు చేస్తున్నారు. కానీ ప్రభుత్వ విధానాల వలన ఎవరికి కూడా కౌలు గుర్తింపు కార్డులు ప్రభుత్వం మంజూరు చేయలేదు. గ్రామంలో 500 కుటుంబాలు ఉన్న ఎస్టీల స్మశాన భూమికి కరెంట్ సౌకర్యం కల్పించాలని, స్మశాన వాటిక చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని, స్మశాన వాటికలో మట్టి తోలకాలతో మెరుగుపరచాలని కోరారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, ఫ్యాక్టరీ వ్యర్థాలను గ్రామంలో రాత్రి సమయంలో గొర్రీల వాగులో వదలడం, ఆ నీరు పాలేరులో కలవడం వలన రోగాల బారిన పడవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా వర్షాకాలం కావడం వలన రోడ్లు, డ్రైనేజీ సౌకర్యం లేక వర్షపు నీరు రోడ్లపైనే నిల్వ ఉండటం వలన దోమల ప్రభలి డయేరియా, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉండదని కాబట్టి తక్షణమే ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# రమ్య నర్సింగ్ కళాశాలలో సమస్యలు పరిష్కారం చేయాలి

అమ్మాయిలకు రక్షణ కల్పించాలి

ఎస్.ఎఫ్.ఐ డిమాండ్.




**కాకినాడ: జూలై 23(వార్తా ప్రభ ప్రతినిధి):-**కాకినాడ జిల్లా, కాకినాడ నగరం గాంధీనగర్లో ఉన్నటువంటి రమ్య కాలేజీలో బీఎస్సీ నర్సింగ్ మొదటి,రెండవ సంవత్సరాలు చదువుతున్నారు. కళాశాలలో పూర్తిస్థాయిలో అధ్యాపకులు లేరు.అధ్యాపకులు లేకపోవడం వలన విద్యార్థులు ఏ విధంగా చదువుకోగలరనీ ప్రశ్నించారు.పాఠాలు చెప్పేవారు లేనప్పుడు పరీక్షల్లో ఉత్తీర్ణత ఎలా సాధిస్తారన్నారు.సరైన తరగతి గదులు కూడా లేవు అనీ అన్నారు. కళాశాలలో అధ్యాపకులు నియమించాలి. మరియు కళాశాలలో ఉన్నటువంటి హాస్టల్లో నాణ్యమైన భోజనం పెట్టడం లేదు.భోజనం బాగోవడంలేదని చెప్తే కనీసం మార్చడం మానేసి బానే పెడుతున్నామని సమాధానం చెబుతున్నారు. కళాశాల హాస్టల్ వార్డెన్ సౌకర్యం కూడా లేదు. కావున హాస్టల్ కు వార్డెన్ నియమించాలి.అలాగే కళాశాలకు ప్రిన్సిపల్ నియమించాలి.గత సంవత్సరం నుండి క్లినిక్ కి తీసుకొని వెళ్లడం లేదు.కావున క్లినిక్ కి తీసుకొని వెళ్ళాలి.విద్యార్థుల వద్ద రమ్య కళాశాల మేనేజర్ అయినటువంటి పితాని అన్నవరం విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. వారిపై కూడా చర్యలు తీసుకోవాల్సిందిగా భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ విద్యార్థినులుగా డిమాండ్ చేశారు.అనంతరం కలక్టర్ కార్యాలయం బయట నిరసన వ్యక్తం చేశారు. కలెక్టరేట్లో కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో కలెక్టరేట్ నుండి డిఎంహెచ్వో ఆఫీస్ వర్క్ ర్యాలీ నిర్వహించి అనంతరం సమస్యలతో కూడిన ఎంత పత్రాన్ని నరసింహ నాయక్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రమ్య కళాశాల విద్యార్థినులు, ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి ఎమ్.గంగా సూరిబాబు,ఎస్.ఎఫ్.ఐ నగర అధ్యక్ష,కార్యదర్శులు సంజయ్, వాసు మరియు ఎస్.ఎఫ్.ఐ నాయకులు విపిన్,విశాల్, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ పాఠశాలలో విద్యార్థినిని చేర్పించిన కర్నూలు జిల్లా సిఆర్పిఎఫ్ కన్వీనర్ లింగన్న



**గోనెగండ్ల. జూలై 23.(వార్తాప్రభ ప్రతినిధి) :** మండల కేంద్రమైన గోనెగండ్లలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో బెలగల్ మండలం గొల్లలదొడ్డి గ్రామానికి చెందిన కురువ చైత్ర అనే అమ్మాయిని కర్నూలు జిల్లా సిఆర్పిఎఫ్ కన్వీనర్ లింగన్న చేర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చదవాలని బడి బయట పిల్లలు బడిలో ఉండాలని కన్వీనర్ తల్లిదండ్రులకు సూచించారు. అదేవిధంగా విద్యపై అవగాహన లేక చాలామంది కూలి పనులకు తీసుకుపోవడం మంచిది కాదని, వలస వెళ్లే విద్యార్థులు ఉన్నట్లయితే మా దృష్టికి తీసుకురావాలని కన్వీనర్ తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ మంత్రి నిర్ణయాన్నిస్వాగతిస్తున్నాం

- ఏపీ వర్క్,ఆర్ట్ అండ్ పిఈటి ఇన్స్ట్రక్టర్స్ జిల్లా అధ్యక్షురాలు నిశ్శంకర గాయత్రి



**ఇబ్రహీంపట్నం జూలై 23(వార్తా ప్రభ ప్రతినిధి):–** నూతన జాతీయ విద్యా విధానం అమల్లో భాగంగా పాఠశాలలో ఆర్ట్స్ మరియు క్రాఫ్ట్ విద్యను ప్రోత్సహిస్తామని మంగళవారం నాడు అసెంబ్లీలో విద్యాశాఖ మంత్రి లోకేష్ ప్రకటన చేయడం పట్ల వర్క్,ఆర్ట్, అండ్ పిఈటి ఇన్స్ట్రక్టర్స్ రాష్ట్ర యూనిటీ యూనియన్ హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా యూనిటీ జిల్లా అధ్యక్షురాలు నిశ్శంకర గాయత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఈ కోర్సులను నిర్వీర్యం చేయాలన్న విధానంలో ఆర్ట్, క్రాఫ్ట్ పోస్టులను రద్దు చేయగా, ప్రస్తుత ప్రభుత్వం ఈ కోర్సులకు పూర్వవైభవం తీసుకుని వచ్చి ప్రోత్సహించడం స్వాగతించుదగ్గ విషయమని అన్నారు. విద్యార్థులకు మంచి జ్ఞానాన్ని మానసిక ఉల్లాసాన్ని, నైపుణ్యతను కలిగిస్తున్న క్రాఫ్ట్, ఆర్ట్ పార్ట్ టైం టీచర్ల సమస్యలను తమ రాష్ట్ర అధ్యక్షురాలు సైకం శివ కుమారి రెడ్డి మంత్రి సావధానంగా వివరించారని, ఆధ్వర్యంలోని త్వరలో సమస్యలు పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఆయన ప్రకటనతో రాష్ట్ర యూనిటీ తరఫున విద్యాశాఖ మంత్రి యూనిటీ తరఫున ధన్యవాదాలు తెలిపారు.

## వాగ్దేవి మహిళా డిగ్రీ కళాశాలలో నూతన అడ్వాన్స్ డిగ్రీ కోర్సులను ప్రారంభం



**జగ్గయ్యపేట జులై 23 (వార్తప్రభ)**వాగ్దేవి మహిళా డిగ్రీ కళాశాలలో నూతన అడ్వాన్స్ డిగ్రీ కోర్సులను ప్రారంభించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ బి సురేష్ వివరించారు. అన్ని రంగాల్లో చదివిక ప్రాముఖ్యత సంతరించుకున్న బిఎస్సి ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ కోర్సును మరియు కార్పొరేట్ రంగాల్లో అత్యధిక ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలిగిన బిఎస్సి ఫుడ్ టెక్నాలజీ బీఎస్సీ నర్సింగ్ బిఎస్సి మైక్రో బయాలజీ కోర్సులను నూతనంగా ప్రారంభించినట్టు వివరించారు. మహిళా విద్యార్థులకు ప్రత్యేకంగా విజయవాడ గుంటూరు వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పని లేకుండా జగ్గయ్యపేట లోనే ప్రభుత్వం అందించే ఫీజు రియంబర్స్మెంట్ తో 100% ఉద్యోగ అవకాశాలు గల నూతన డిగ్రీ కోర్సులను అందిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ బి సరిత వివరించారు.

## శాస్త్రవేత్తలు వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర సందర్శన



**పెనుగంచిప్రోలు జులై 23 (వార్తప్రభ)**డాక్టర్ కే. ఎల్. కృషి విజ్ఞాన కేంద్రం మరియు వ్యవసాయ పరిశోధన స్థానం, శాస్త్రవేత్తలు వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా మక్కపేట పెనుగంచిప్రోలు, మరియు షేర్ మహమ్మద్ పేట ప్రాంతాలలో ఆయా పొలాలను సందర్శించడం జరిగింది. అధిక వర్షాల వలన ప్రతి పంటలో బరువు నేలల్లో మరియు పల్లపు ప్రాంతంలో అధిక తేమ వలన ఎర్రబడినట్లు గుర్తించడం జరిగింది. కృషి విజ్ఞాన కేంద్రం, గరికపాడు శాస్త్రవేత్తలు రైతులకు వర్షం తగ్గిన వెంటనే ఎకరానికి 25 కిలోల యూరియా మరియు 20 కిలోల పొటాష్ ఎరువు లను అందించాలి అని సూచించారు. ఆ తర్వాత సూక్ష్మ పోషక లోప నివారణ కొరకు ఫార్ములా 4, పొటాషియం నైట్రేట్ వంటి సూక్ష్మ పోషకాలు కలిగిన ఎరువులను పై పాటుగా పిచికారి చేయాలని. మిరప నారు మడులలో నుండి తెగులు గమనించినట్లయితే లీటర్ నేటికీ రెండున్నర గ్రాముల బ్లైటాక్స్ కలిపి పిచికారి చేయాలని. వరి నారుమడులలో వర్షం తగ్గిన వెంటనే ఐదు సెంట్ల నారుమడి కి ఒక కిలో యూరియా ఒక కిలో పొటాష్ వంతున వేసుకోవాలని సూచించారు. ఈ క్షేత్ర సందర్శనలో కృషి విజ్ఞాన కేంద్రం, శాస్త్రవేత్తలు డాక్టర్. ఎస్. కృష్ణంరాజు, డాక్టర్ పి.ఎన్. శివప్రసాద్, డాక్టర్ . ఎన్ రాజశేఖర్, వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ బి. వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సి. భవాని, పెనుగంచిప్రోలు వ్యవసాయ అధికారి బి. సుబ్బారెడ్డి, గ్రామ వ్యవసాయ అధికారులు చింతాల దివ్య, మక్కపేట మరియు రాఘవేంద్ర స్వామి, పెనుగంచిప్రోలు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు ప్రత్యేక యోగా శిక్షణ!!!

## మంచి ఆహారం తో ఆరోగ్య నియమాలు పాటించాలి!!!



**మచిలీపట్నం జూలై 23:(వార్తా ప్రభ ప్రతినిధి)**సంపూర్ణ ఆరోగ్యానికి యోగ ఎంతగానో ఉపకరిస్తుందని, ఉద్యోగులు ప్రతి ఒక్కరు యోగా శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిలుపునిచ్చారు. మచిలీపట్నం మంగళవారం ఉదయం నగరంలోని జడ్పీ కన్వెన్షన్ హాలులో జిల్లా కలెక్టర్ చొరవతో తొలిసారిగా జిల్లా అధికారులు, ఉద్యోగులకు ఉచిత ప్రత్యేక యోగా శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన గావించి యోగా శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ యోగా శిక్షణా తరగతుల్లో స్వయంగా పాల్గొని మాట్లాడుతూ పూర్వము అందరూ మంచి ఆహారం తీసుకుంటూ ఆరోగ్య నియమాలు పాటించేవారని ఎంతో ఆరోగ్యంగా ఉండే వారన్నారు. నేడు పర్యావరణం చాలా కలుషితమైందని మన జీవనశైలిలో కూడా చాలా మార్పులు వచ్చాయన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మన ఆరోగ్యం మనం కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మనం ఆరోగ్యంగా ఉంటే ఏ పనైనా చేయగలుగుతామన్నారు. మన జీవనశైలిలో యోగాను అలవర్చుకుంటే ఆరోగ్యంగా ఉంటామన్నారు. యోగ వేరే ఎవరికోసమో కాదని మనం మన ఆరోగ్యం కోసమే నేర్చుకోవాలన్నారు. ఉద్యోగులు ఎన్నో ఒత్తిళ్లకు గురవుతుంటారని, యోగా అభ్యసించడం వలన వారికి మానసిక ప్రశాంతత లభించి చురుగ్గా ఉద్యోగ జీవితం లో పనులు చేయగలుగుతారన్నారు. ఆ దిశగా జిల్లా అధికారులు, ఉద్యోగుల కోసం ప్రత్యేకించి ఉచిత యోగా శిక్షణ తరగతులు ప్రారంభించామన్నారు. ఏ పనైనా 21 రోజులు వరుసగా చేస్తే అది ఒక అలవాటుగా మారిపోతుందన్నారు. ఈ తరగతులు ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి ఏడు గంటల వరకు జరుగుతాయని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. తద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని ఏర్పాటు చేసుకోవడానికి కృషి చేద్దామన్నారు. యోగా గురువు ముదిగొండ శాస్త్రి మాట్లాడుతూ యోగా ఒక ఆధ్యాత్మిక విజ్ఞాన శాస్త్రమని, మనసు శరీరాలను ఐక్యం చేసే ఒక గొప్ప ప్రక్రియ అన్నారు. ఎక్కడా లేనివిధంగా జిల్లాలో ఇప్పటికే 5 శిక్షణ కేంద్రాలు నిర్వహిస్తున్నామని, జిల్లా కలెక్టర్ నేతృత్వంలో 6 వ కేంద్రాన్ని జడ్పీ కన్వెన్షన్ హాల్లో ప్రారంభించుకున్నామన్నారు అంతకు ముసుపు యోగ గురువులు మద్దాల చింతయ్య, శీలం రమేష్, రేఖ జిల్లా అధికారులు, ఉద్యోగులకు ఛాలన క్రియలు, వజ్రాసనం, కపాల భాతి, నాడీ శోధన, ప్రాణాయామం, ధ్యానం వంటి యోగా ప్రక్రియలను నేర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖర రావు, క్రీడల చీఫ్ కోచ్ ఝాన్సీ లక్ష్మి, విద్యుత్ శాఖ ఈఈ భాస్కరరావు, సమాచార పౌర సంబంధాల శాఖ డిడి యమ్. వెంకటేశ్వర ప్రసాద్, కలెక్టరేట్ ఏవో నాంచారయ్య తదితర వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సమావేశాలు ఎగ్గొట్టేందుకే జగన్ ఢిల్లీలో ధర్నా

- టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటెస్వామి దాసు



**విజయవాడ పశ్చిమ జులై 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ లో హత్య రాజకీయాలపై దేశ రాజధాని ఢిల్లీలో వైసీపీ ధర్నా చేస్తానంటూ మాజీ సీఎం జగన్ చేసిన ప్రకటనపై టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటెస్వామి దాసు తీవ్రంగా మండిపడ్డారు. అసెంబ్లీ సమావేశాలు ఎగ్గొట్టేందుకే జగన్ ఢిల్లీలో ధర్నా అంటూ డ్రామాలడుతున్నాడని విమర్శించారు. జగన్ తన ఐదేళ్ల పాలనలో ఏపి కి ప్రత్యేక హోదా కోసం ఎన్నిసార్లు ఢిల్లీలో ధర్నాలు చేశారో చెప్పాలని నిలదీశారు. జగన్ తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం సీఎం చంద్రబాబు నాయుడు పై, టిడిపి నాయకులపై చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తూ గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. సొంత బాబాయి వివేకానంద రెడ్డి హత్యకు గురైతే ఢిల్లీలో ఎందుకు ధర్నా చేయలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే దళితుడిని చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీకి శిక్ష పడకుండా ఎందుకు కాపాడారని ప్రశ్నించారు. హంతకులతో ఇప్పటికీ భుజాలు రాసుకుంటూ తిరుగుతూ సొంత చెల్లిలు షర్మిలకు వెన్నుపోటు పొడిచారన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాన్ని గాలికి వదిలేశాడు. కడప, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ సమస్యలను అసలు పట్టించుకోదని మండిపడ్డారు. మూడు రాజధానులు పేరుతో ప్రజలను గందరగోళానికి గురి చేసి, మూడు ముక్కలాట ఆడి రాష్ట్రాన్ని అథఃపాతాళానికి నెట్టడమే లక్ష్యంగా పెట్టుకున్న జగన్ పోలవరం, ఇతర రాష్ట్ర సమస్యలపై ఢిల్లీలో ఎందుకు ధర్నా చేయలేదని ప్రశ్నించారు. వీటిపై ఏనాడు మాట్లాడని జగన్, వైసిపి కార్యకర్తలు కొట్టుకొని చనిపోతే ఢిల్లీకి వెళ్లి ధర్నా చేస్తాననటానికి కారణం... సెంబ్లీ సమావేశాలకు హాజరు కాకుండా తప్పించుకునేందుకు ఈ ఎత్తు వేశాడన్నారు. ప్రతిపక్ష హోదా కూడా దక్కించుకుని వైసిపి కి వున్నదే పదకొండు మంది ఎమ్మెల్యేలు వారితో కలిసి అసెంబ్లీలో చర్చలో పాల్గొన్నరా? అంటూ సూటిగా ప్రశ్నించారు. వినుకొండలో జరిగిన హత్యకు కారణం వ్యక్తిగత కక్షలేనని పోలీసులు కూడా చెప్పారని గుర్తు చేశారు. హంతకుడు హతుడు ఇద్దరూ నిన్న మొన్నటి వరకు వైసిపి తోనే ఉన్నారని గుర్తు చేశారు. వ్యక్తిగత కారణాలతో జరిగిన హత్యకు రాజకీయ రంగు పులమాలంటే ఎలా సాధ్యపడుతుందని నిలదీశారు రాష్ట్రంలో భారీ వర్షాలకు చాలామంది జనం వరదలో చిక్కుకున్నారని వారిని పరామర్శించి ధైర్యం చెప్పాలని అనిపించడం లేదా అంటూ జగన్ ను ప్రశ్నించారు. ఐదేళ్లు ప్రజల కోసం పనిచేయలేదు కానీ ఇప్పుడు ఢిల్లీకి వెళ్లి ధర్నా చేస్తారట... సిగ్గుండాలి కదా అంటూ జగన్ పై తీవ్ర విమర్శలు చేశారు. ఈ కార్యక్రమములో ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు సంజయ్, నెల్లూరు జిల్లా టీడీపీ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు డాక్టర్ ఓబులాపురం దేవ ప్రసన్న పాల్గొన్నారు.

## ఇవి పక్కా రోడ్డులే...నమ్మాలి మరి

- ఇంకా ఈ గుంతల ప్రయాణాలకు మోక్షం లేనట్లేనా
- గుండెలు గుప్పెట పట్టి క్షణం క్షణం భయంతో ప్రయాణికులు



**విజయవాడ పశ్చిమ జులై 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వర్షాకాలం వచ్చిందంటే విజయవాడ నగరంలో, రూరల్ ప్రాంతాల్లో ప్రయాణిస్తున్న వాహన చోదకులు ఇవి రోడ్లేనా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుండె గుప్పెట పట్టుకొని క్షణం క్షణం భయం భయంగా వాహనాలు నడపాల్సి వస్తోందని వాహన చోదకులు వాపోతున్నారు. ముఖ్యంగా విజయవాడ రూరల్ ప్రాంతంలో ఉన్న కొత్తూరు తాడేపల్లి రోడ్డు దుస్థితికి ప్రమాదకరమైన యమ కూపాల్లా మారాయి. కొత్తూరు తాడేపల్లి రోడ్డు నుండీ జక్కంపూడి కాలనీ కి వెళ్లే మలుపులో భారత్ పెట్రోల్ బంకు వద్ద రోడ్డు అద్వాన్నంగా మారింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డు గుంతల మయమయ్యింది. మలుపు లో ఏమాత్రం ఏమరు పాటుగా వున్నా ఇక్కడ రోడ్డు ప్రమాదం నిత్య కృత్యమయ్యింది. అలాగే వై వి రావు ఎస్టేట్ సర్కిల్ వద్ద కూడా రోడ్డు ఛిద్రమై లారీలు, కార్లు,ఆటోల్ల టైర్లు ఏకంగా బరెస్ట్ అవుతున్నాయి. ప్రభుత్వం మారింది రాష్ట్రంలో రోడ్ల స్థితిగతులు మారుతాయని ఆశగా ఎదురు చూస్తున్న ప్రజల కు ఊరట కలిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తాత్కాలికంగా రోడ్ల గుంతలు మరమ్మతులు చేపట్టి రహదారులు,జాతీయ రహదారులు మార్గం సుగమం చేస్తామని హామీ ఇచ్చిన రాష్ట్రం ప్రభుత్వం వెంటనే రోడ్ల మరమ్మతులు చేపట్టాలని వాహన చోదకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కైకలూరులో ఘనంగా సినీ నటుడు సూర్య జన్మదిన వేడుకలు

- సేవా కార్యక్రమాలతో మోత మోగించిన బిఎస్సార్

**: కైకలూరు జూలై 23 (వార్తా ప్రభ)** ప్రార్థించే పెదవులు కన్నా సాయం చేసే చేతుల మిన్న అన్న చందాన సినీ నటుడు సూర్య పుట్టినరోజు సందర్భంగా అఖిల భారతీయ యాదవ యువజన రాష్ట్ర అధ్యక్షులు, బిఎస్ఆర్ ఆక్వా ట్రేడర్స్ అధినేత, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ బూరుబోయిన శ్రీనివాసరావు (బిఎస్సార్) కైకలూరు పట్టణంలో సూర్య ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ప్రథమంగా కైకలూరు సామాజిక ఆరోగ్య కేంద్రం నందు చికిత్స పొందుతున్న 100 మంది రోగులకు వైద్యులతో కలిసి రొట్టెలు,పండ్లు పంపిణీ చేశారు.



అదేవిధంగా అన్నా క్యాంటీన్ ద్వారా 400 మంది నిరుపేదలకు అన్నదానం చేసి సూర్య జన్మదిన కేక్ ను కట్ చేసి సూర్యకి శుభాకాంక్షలు తెలిపారు. మధ్యాహ్నం మండలంలోని తామరకొల్లు మదర్ తెరిసా ఆశ్రమం నందు ఉంటున్న 50 మంది వృద్ధులకు సూర్య అభిమానుల చేతుల మీదుగా దుప్పట్లు దానం చేశారు. అనంతరం కైకలూరు పట్టణంలోని వేలంపేట లో ఉన్న చిన్నారుల ఆశ్రమం నందు విద్యార్థులకు నూతన వస్త్రాలు అందజేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే సూర్య పుట్టినరోజు పురస్కరించుకుని ఎంతోమంది అభాగ్యులకు ఆసరాగా బిఎస్సార్ నిలిచారు. ఈ సందర్భంగా బిఎస్ఆర్ మాట్లాడుతూ తెలుగు సినిమా ప్రేక్షకులకు పరిచయం అవసరం లేని పేరు సూర్య అని, సినీ ఇండస్ట్రీలో సూర్య దయాగుణం కలిగినవాడనే పేరుందని ఒక వైపు సినిమాలు చేస్తూనే మరోవైపు సామాజిక సేవా కార్యక్రమాలు చేయడంలోనూ ఆయన ముందంజలో ఉండటంతో సూర్య చేస్తున్న సేవలను ఆదర్శంగా తీసుకుని ఆయన పుట్టిన రోజు సందర్భంగా ప్రతి ఏడాది తన సొంత సౌజన్యంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసి పేదల కలల్లో ఆనందాన్ని చూస్తున్నట్లు బిఎస్సార్ తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో కైకలూరు సూర్యా ఫ్యాన్స్,బిఎస్సార్ ఆర్మీ పాల్గొన్నారు.

## ప్రత్యేక ఆదార్ క్యాంపులను పరిశీలించిన మునిసిపల్ కమీషనర్ మల్లేశ్వరరావు



**జగ్గయ్యపేట జులై 23 (వార్తప్రభ)**పట్టణ పరిధిలో గల కాకాని నగర్ మరియు రంగస్వామి బజారు వార్డు సచివాలయం నందు ప్రత్యేక ఆధార్ క్యాంపులను మునిసిపల్ కమీషనర్ మల్లేశ్వర రావు పరిశీలించినారు. ఆదార్ క్యాంపుల నందు ఆదార్ కార్డులు క్రొత్తగా నమోదు, అడ్రస్ మార్పులు కొరకు మరియు తప్పులను సరిచేయుట జరిగినది. షుమారు 50 మంది ఆదార్ సర్వీసును సద్వినియోగం చేసుకున్నారని. సదరు క్యాంపులు పట్టణము నందు జులై 27వ తేది వరకు జరుగునని . బుధవారం సీతారాంపురం(పాత మునిసిపల్ ఆఫీసు భవనము), పాతగడ్డ స్ట్రీట్ మరియు మీసేవ బిల్డింగ్ వార్డు సచివాలయం నందు ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించబడునని కావున వార్డు ప్రజలు ఈ అవకాశం వినియోగించుకోగలరని ఆయన కోరారు . మరియు అదేవిధంగా అన్న కాంటీన్ పనులు పరిశీలించారు. డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, అసిస్టెంట్ ఇంజినీర్ వారికి మరియు కాంట్రాక్టరుకు ప్రభుత్వం వారు సూచించిన నాణ్యతా ప్రమాణాలు లోబడి ప్రభుత్వం వారు నిర్దేశించిన డిజైన్ ప్రకారం వచ్చే నెల 10వ తేదీలోపు పనిని పూర్తి చేయవలసినదిగా ఆదేశించారు.

## శిక్షా సప్తాహ్ కార్యక్రమంలో రెండవ రోజు ఎఫ్ ఎల్ ఎన్ ప్రతిజ్ఞ




**ఇబ్రహీంపట్నం జూలై 23 (వార్తా ప్రభ ప్రతినిధి):** మండల ప్రాథమిక పాఠశాల లో కాచవరం లో శిక్షా సప్తాహ్ రెండో రోజు ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ ఉపాధ్యాయుడు మొహమ్మద్ ఇర్ఫాన్ పాషా మాట్లాడుతూ నిపుణ్ భారత్ ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ, ఇది విద్యార్థుల ప్రాథమిక అక్షరాస్యత , సంఖ్యా నైపుణ్యాలను,ముఖ్యంగా ప్రాథమిక పాఠశాల ప్రారంభ దశలో మెరుగు పరచడానికి ఉద్దేశించిదని,పిల్లలందరికీ చదవడం,రాయడం. మరియు గణితంలో బలమైన పునాది ఉండేలా చేయడం ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. అనంతరం విద్యార్థులచే పాఠశాల ఇంచార్జ్ ఉపాధ్యాయులు భవాని ఎఫ్ ఎల్ ఎన్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు భవాని,విద్యార్థులు పాల్గొన్నారు.

## 22 ఎ అంశాలపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్!!!



**మచిలీపట్నం జూలై 23:(వార్తా ప్రభ ప్రతినిధి)** జిల్లాలో పరిశ్రమలు నెలకొల్పుటకు అవసరమైన భూముల అలినేషన్, ముటేషన్ చేయుటకు ప్రతిపాదనలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సంబంధిత అధికారులను ఆదేశించారు. మచిలీపట్నం మంగళవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్ఓ చంద్రశేఖర రావుతో కలిసి రెవెన్యూ శాఖ, ఏపీఐఐసీ అధికారులతో సమావేశం నిర్వహించి భూముల అలినేషన్, ముటేషన్, 22 ఏ తొలగింపులు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విరివిగా పరిశ్రమలు నెలకొల్పేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయన్నారు. చల్లపల్లి, వీరపనేనిగూడెం, మల్లవల్లి, గంగాధరపురం, గుడివాడ లలో పరిశ్రమలు నెలకొల్పేందుకు వీలుగా అవసరమైన భూములను సేకరించుట కోసం అలినేషన్, ముటేషన్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. అలాగే 22 ఏ పరిధి నుండి భూములను తొలగించేందుకు కూడా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో మచిలీపట్నం, గుడివాడ ఆర్డిఓలు ఎం వాణి పి. పద్మావతి,ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సీతారామయ్య, డిజడ్ఎమ్ మధుసూదన్ తహసిల్దారులు పాల్గొన్నారు.

## దారిని ఆక్రమణకు ప్రయత్నిస్తున్నారని ఫిర్యాదు

**అనుమసముద్రంపేట జులై 23 (వార్తాప్రభ)** మండలంలోని తెల్లపాడు గ్రామంలో పంచాయతీకి సంబంధించిన రహదారిని గ్రామానికి చెందిన కొందరు ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆ గ్రామస్తులు ఆత్మకూరు ఆర్డీవో కు ఏఎస్పేట తహసిల్దార్ రవికుమార్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇటీవల గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ప్రభుత్వ స్థలాన్ని అక్రమంగా పట్టాగా చేయించుకున్నట్లు సమాచారం.ఆ రహదారిపై ఇప్పటికే పంచాయతీ ఆధ్వర్యంలో తాగునీటి పైపులైను కరెంటు స్తంభాలు రోడ్డునుసైతం ఏర్పాటు చేసి ఉన్నారని తెలిపారు.వెంటనే జిల్లా అధికారులు స్పందించి రహదారి ఆక్రమణకు గురి కాకుండా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు విజయ్ భాస్కర్ రెడ్డి తదితరులు కోరుతున్నారు.

## మురుగు కాలువల్లో వెలికితీసిన సిల్ట్ తరలింపు



**విజయవాడ పశ్చిమ జులై 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇటీవల జోరుగా కురిసిన వర్షాలకు కొండప్రతాల్లోనుండి కిందకు కొట్టుకొచ్చిన చెత్తా చెదారాన్ని పారిశుద్ధ్య కార్మికులు నిర్విరామంగా తొలిగిస్తున్న విషయం తెల్సిందే. ఐతే కొండ దిగువన మేట వేస్తున్న సిల్ట్ తొలిగించడంలో కూడా పారిశుద్ధ్య కార్మికులు టన్ను లకొద్దీ బయటకు తరలిస్తున్నారు.విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని చిట్టినగర్ సెంటర్లో మంగళవారం ఉదయం ట్రాక్టర్ ట్రక్ లో ఈ మ్యాన్ వాహనం తో సిల్ట్ ఎత్తి నగరం నుండీ బయటకు తరలించారు. మున్సిపల్ కార్పొరేషన్ శానిటరీ సూపర్వైజర్ ఓబేశ్వరరావు పర్యవేక్షణ లో 48 వ,డివిజన్ శానిటరీ ఇన్స్పెక్టర్ గుర్రం నరసింహారావు ఆధ్వర్యంలో శానిటరీ సిబ్బంది ఈ సిల్ట్ ని తొలిగించారు.

## అభివృదే ధ్యేయంగా ఎన్డీఏ- సక్కూరి ధనుంజయ రెడ్డి



**చంద్రగిరి జూలై 23:(వార్తా ప్రభ (ప్రతినిధి)** ఆంధ్ర ప్రదేశ్ అభివృదే ధ్యేయంగా ఎన్డీఏ కేంద్ర ప్రభుత్వం ఏపీ కి బడ్జెట్ నిధులను కేటాయించడం హర్షనీయమని తెలుగుదేశం పార్టీ నాయకులు సక్కూరి ధనుంజయ రెడ్డి కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పాలక కేంద్ర ప్రభుత్వం ఏపీని దేశంలోనే అగ్ర స్థానంలో చూడడం అభినందనీయమన్నారు. భారత్ లోని అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పై దృష్టి కేంద్రీకరిస్తురన్నారు. గత ఐదు ఏళ్ళుగా వైసీపీ చేయలేని పోలవరం ప్రాజెక్ట్ తదితర పెండింగ్లో ఉన్న నిర్మాణాలు ఇక ఊపందుకుంటాయని ఆశా భావం వ్యక్తి చేశారు. అదేవిధంగా పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా పరిగణించిన నేపథ్యంలో గడచిన వైసిపి ప్రభుత్వం ఐదుసంవత్సరాలలో ప్రాజెక్టపనులను ఏమాత్రంపట్టించుకోకుండా టిడిపి హయాంలో జరిగిన నిర్మాణపనులన్నింటినీ ధ్వసంఅయ్యే స్థితికి చేర్చిన ఘనత జగన్ కేదక్కిందని కేంద్రస్థాయినిపుణులు పరిశీలనలోనే తేట తేలమయిందన్నారు. వైసీపీ అవినీతి ఫైల్స్ ను మదనపల్లిలో రాత్రికి రాత్రి కాల్చారని అదేవిధంగా , అమరావతి కరకట్ట ప్రాంతంలో అవినీతి చిట్టాల ఫైల్స్ కాల్చుతుండగా రైతులు కనిపెట్టారని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ కు పూర్వ వైభవాన్ని తీసుకొస్తున్న కూటమి ప్రధాన నేతలు సీఎం చంద్రబాబుకు , ఉప సీఎం పవన్ కళ్యాణ్ కు , మంత్రి లోకేష్ తదితరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## కేంద్ర బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ కు కేటాయించిన నిధులపై హర్షం

- టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు గొల్లనరసింహయాదవ్




**తిరుపతి :జులై 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**"విభజన ఆంధ్రప్రదేశ్ చాలానష్టాలతో అభివృద్ధిలో వెనుకబడిన దానికన్నా ,,గతఐదుసంవత్సరాలుగా వైసిపి ప్రభుత్వం చేసిన అప్పులభారంతో ప్రజాజీవనంతో బాటు రాష్ట్రఅభివృద్ధి అన్నిరంగాలలో కూడా కుంటుపడిందని టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు గొల్లనరసింహయాదవ్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజనరీ నాయకుడు నారాచంద్రబాబునాయుడు ఎన్డీఏ కూటమీ ఆధ్వర్యంతో జనసేన బిజెపి పార్టీల సమన్వయంతో రాష్ట్రంలో తిరుగులేని మెజారిటీ సభ్యులతో ప్రభుత్వం ఏర్పాటు చేసుకొని గతనలభైరోజులలో కేంద్రపెద్దలతో సంప్రదించి రాష్ట్రానికికావలసిన నిధులనురాబట్టడంలో భాగంగానే కేంద్రబడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణానికి 15,000 కోట్లురూపాయలు కేటాయింపునకు కృషిచేయడం మన ఎన్డీఏ కూటమి నాయకుడు నారాచంద్రబాబునాయుడుకే దక్కిందని టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు గొల్లనరసింహయాదవ్ కొనియాడారు. అదేవిధంగా పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా పరిగణించిన నేపథ్యంలో గడచిన వైసిపి ప్రభుత్వం ఐదుసంవత్సరాలలో ప్రాజెక్టుపనులను ఏమాత్రంపట్టించుకోకుండా టిడిపి హయాంలో జరిగిన నిర్మాణపనులన్నింటినీ ధ్వసంఅయ్యే స్థితికి చేర్చిన ఘనత జగన్ కేదక్కిందని కేంద్రస్థాయినిపుణులు పరిశీలనలోనే తేటతెల్లమైందికేంద్రంతగినన్నినిధులను ప్రాజెక్టులకు కేటాయింపులో ఉదారస్వభావంతో వెంటనే నిర్మాణాలను చేపట్టి పూర్తిచేయాలని కోరారు.ఏదిఏమైనా గడచిన ఐదుఏళ్లకన్న కేంద్రం నిధులు వడివడిగా కేటాయించి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికా అన్నిరంగాలను ఆదుకొంటున్న భారత ప్రధాని మోదీగారికి ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడుగారికి ఎన్డీఏ కూటమి భాగస్వామిఅయిన పవన్ కళ్యాణ్కి కేంద్రం పెద్దలందరికి కృతఘ్నతలు తెలిపారు. ఈసమావేశంలో పార్లమెంట్ కార్యాలయం కార్యదర్శి చేజర్లమనోహరాచారి, జిల్లాకార్యదర్శి చెంబకూరు రాజయ్య ,జిల్లా మీడియాకోఆర్డినేటర్ చింతాచెంగయ్య, రజక సాధికారిత రాష్ట్ర సభ్యులు శంకరన్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## పి ఎస్ సి ఎమ్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో బ్రాడ్కాస్టింగ్ పురోగతిపై అవగాహన సదస్సు




**విజయవాడ పశ్చిమ జులై 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ వన్ టౌన్ పొట్టి శ్రీరాములు చలవాది మల్లిఖార్జునరావు కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల (అటానమస్)లోని ఈ.సి. ఈ విభాగం, ఐ. ఈ. టీ. ఈ విజయవాడ సెంటర్ వారిసౌజన్యంతో నేషనల్ బ్రాడ్కాస్టింగ్ రోజును పురస్కరించుకోని బ్రాడ్కాస్టింగ్ పురోగతిపై అవగాహన సదస్సును మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమాని ఉద్దేశించి శ్రీమతి ఎ.వి.కిరణ్మయి, అసోసియేట్ ప్రొఫెసర్, ఈ.సి. ఈ డిపార్ట్మెంట్, పి.యస్.సి.యం. ఆర్కళాశాల వారు మాట్లాడుతూ బ్రాడ్కాస్టింగ్ రంగంలోని సాంకేతికతను రేడియో నుంచి ఓ.టి.టి వరకు విద్యార్థులకు తెలియజేశారు.ఓ.టి.టి అనేది సాపేక్షంగా కొత్త ప్రసార రూపం, ఇది సాంప్రదాయ ప్రసారానికి సంబంధించిన అనేక పరిమితులను మించిపోయింది.ఓ.టి.టి ప్రొవైడర్లు నేరుగా ఇంటర్నెట్లో వినియోగదారులకు సినిమాలు మరియు టీవీ షోలను అందజేస్తారు. ఆన్లైన్ వీడియో ప్రసారంఅనేది ఇంటర్నెట్ ద్వారా ప్రేక్షకులకు వీడియో మరియు/లేదా ఆడియో కంటెంట్ను పంపిణీ చేయడం. లైవ్ స్ట్రీమింగ్ అంటే ఆన్లైన్వీడియో నిజ సమయంలో ఇంటర్నెట్ ద్వారా ప్రసారం చేయబడుతుందన్నారు. వినియోగదారులకు స్థిరమైన ఇంటర్నెట్ కనెక్షన్ మరియుఅనుకూల పరికరం అవసరం. పరికరం కంప్యూటర్, టాబ్లెట్, స్మార్ట్ టీవీ, గేమింగ్ కన్సోల్ లేదా స్మార్ట్ఫోన్ కూడా కావచ్చు. వినియోగదారులకుకేబుల్ లేదా శాటిలైట్ టీవీ సబ్స్క్రిప్షన్ అవసరం లేదు. సాంప్రదాయ ప్రసార నమూనా కంటే ఓ.టి.టి క్రింది ప్రయోజనాలను అందిస్తుందన్నారు.సాంప్రదాయ ప్రసారకర్త యొక్క ముందస్తు ప్రణాళిక ప్రసార షెడ్యూల్పై వినియోగదారులు ఆధారపడవలసిన అవసరం లేదు. వారుతమకు అనుకూలమైన సమయంలో సినిమాలు మరియు టీవీ షోలను వీక్షించగలరు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు బ్రాడ్కాస్టింగ్రంగంపై వివిధ పి.పి. టిలను ప్రదర్శించారు. ఉత్తమ ప్రదర్శనకు బహుమతులను అందజేశారు.కళాశాల కార్యదర్శి సి.ఏ. చిట్టా అమర సుధీర్ , ట్రెజరర్ కే. రాఘవయ్య , ప్రిన్సిపల్ డాక్టర్ జె లక్ష్మీనారాయణ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. పతాంజలి శాస్త్రి , ఈ.సి. ఈ విభాగాధిపతి డాక్టర్ యం. రంగారావు , ఏ.వి.కిరణ్మయి ,ఐ.ఈ.టీ.ఈ కోర్డానేటర్ టి. శిఖామణి అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గడిచిన ఐదేళ్ల కాలంలో అమరావతి రైతులు కష్టం మరవలేనిది

అసెంబ్లీలో ప్రస్తావించిన విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి



**విజయవాడ పశ్చిమ, జులై 23.(వార్తా ప్రభ (ప్రతినిధి)**గడిచిన ఐదేళ్ల కాలంలో అమరావతి రైతులు ఎంతో కష్టపడ్డారని, వారి ఆవేదనను తాను ప్రత్యక్షంగా చూశానని విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి పేర్కొన్నారు. మంగళవారం అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే సుజనా చౌదరి ప్రసంగించారు. తన ప్రసంగంలో అమరావతి రైతుల ఉద్యమాన్ని గడిచిన ఐదేళ్ల కాలంలో చోటు చేసుకున్న పరిణామాలను వివరించారు.న్యాయస్థానాల చుట్టూ తిరిగి, దేశ రాజధాని ఢిల్లీలో అమరావతిలో జరిగిన అభివృద్ధి గురించి చాటి చెప్పిన నాటి రైతుల గొంతును వినిపించకుండా అప్పటి అధికార పార్టీ నేతలు మీడియా వ్యవస్థలను దొడ్డిదారిన మేనేజ్ చేసి అభివృద్ధి జరగలేదని చెప్పేవారని సుజనా చౌదరి గుర్తు చేశారు . అమరావతి రైతులతో పాటు తాను రాజధానిని ఒక్క అంగుళం కదలకుండా గడిచిన ఐదు సంవత్సరాలు చట్టప్రకారంగా నిర్వహించిన పోరాటంలో పాల్గొన్నాను అని సభా ముఖంగా తెలియజేశారు. అమరావతి రైతులు ఓటు రూపంలో ఎన్డీఏ కూటమికి విజయాన్ని అందించడం గొప్ప విషయం అన్నారు.

## " టిండాల్ కం డ్రైవర్ " కోర్సు శిక్షణ పొందుటకు దరఖాస్తులు ఆహ్వానం

- ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు, పుదుచ్చేరి కేంద్ర పాలిత ప్రాంతం నుండి అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేయవచ్చు
- మత్స్య శాఖ అదనపు సంచాలకులు టి. సుమలత...

**విజయవాడ పశ్చిమ జులై 23 :(వార్తా ప్రభ (ప్రతినిధి)**" టిండాల్ కం డ్రైవర్ " కోర్సు 73వ బ్యాచ్ లో శిక్షణ పొందుటకు గాను అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నామని మత్స్య శాఖ అదనపు సంచాలకులు టి. సుమలత ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరి నుండి అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తు చేయవచ్చు. శిక్షణ కాలం సెప్టెంబర్ 1- నుండి ప్రారంభం అయి ఒక సంవత్సర కాలం పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఆధునిక సాంకేతిక పద్ధతులతో యంత్రపు నావ / బోటులో చేపల వేటలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, పూర్తి చేసిన దరఖాస్తు, సంబంధిత సెర్టిఫికెట్ లు నకళ్ళను జత పరిచి ఆగస్టు 10వ, తేదీ సాయంత్రం 5 గంటల లోగా దరఖాస్తులను ఆయా జిల్లాల మత్స్య శాఖ అధికారి వారి కార్యాలయంలో నేరుగా అందజేయవచ్చునని, లేక పోస్టల్ ద్వారా పంపించవచ్చునని ఆమె తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అర్హులైన అభ్యర్థులు ఆగస్టు 23 వ తేదీ ఉదయం 10 గంటలకు రాష్ట్ర మత్స్య సాంకేతిక పరిజ్ఞాన సంస్థ, జగన్నాథపురం, కాకినాడ-2 కార్యాలయం నందు సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్ లతో ఇంటర్వ్యూ కు హాజరు కావాల్సి ఉంటుందని ఆమె తెలిపారు. దరఖాస్తు నమూనా మరియు పూర్తి వివరములు కొరకు www.fisheries.ap.gov.in వెబ్ సైట్ నుండి పొందవచ్చునని మత్స్య శాఖ అదనపు సంచాలకులు టి,. సుమలత ఒక ప్రకటనలో కోరారు.

## ఉద్యోగులకు ఊరటనిచ్చే కేంద్ర ప్రభుత్వ బడ్జెట్

- ప్రముఖ ఆడిటర్ లింగమూర్తి



**విజయవాడ పశ్చిమ జులై 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కేంద్ర ప్రభుత్వం 2024- 2025 సంవత్సరానికి ప్రకటించిన బడ్జెట్ ఉద్యోగ వర్గాలకు ఊరట నిచ్చే బడ్జెట్ గా స్పష్టమవుతుందని ప్రముఖ ఆడిటర్ లింగమూర్తి అన్నారు. కేబీఎన్ కళాశాల కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో బడ్జెట్ పై ప్రత్యేక ప్రసంగాన్ని మంగళవారం ఆ కళాశాల సెమినార్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక ఆడిటర్లు లింగమూర్తి, గంగాధర్ లు మాట్లాడుతూ ఎన్నికల తరువాత కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ ని మంగళవారం పార్లమెంట్లో ప్రవేశపెట్టిందన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగ వర్గాలకు ఆదాయపు పన్ను అంశాలలో కొంత వెసులుబాటు ఇవ్వడం ఆ వర్గాలకు మేలు జరుగుతుందన్నారు. అలాగే విద్య, వైద్య రంగాలకు సంబంధించి కేటాయింపులు పరవాలేదన్నారు. అదేవిధంగా ఉపాధి కల్పనకు సంబంధించి ముద్ర లోన్లు 10 నుంచి 20 లక్షలకు పెంచటం వలన చిన్న కుటీర పరిశ్రమల అభివృద్ధికి అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల పిజి డైరెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేష్, అధ్యాపకులు రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్డీఏ కూటమి నాయకుల చిత్రపటానికి పాలాభిషేకం

కేంద్ర వార్షిక బడ్జెట్ లో ఏపి కి అధిక ప్రాధాన్యత ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేసిన టీడీపీ నాయకులు



**మైలవరం జూలై 23:(వార్తా ప్రభ (ప్రతినిధి)** :కేంద్ర ప్రభుత్వం మంగళవారం ప్రవేశపెట్టిన 2024-2025 వార్షిక బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అత్యధిక ప్రాధాన్యత కల్పించడం పట్ల స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మైలవరం పట్టణంలోని ప్రధాన కూడలిలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహాకూటమి నాయకులతో కూడిన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం పార్టీ నాయకులు మాట్లాడు తూ ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధికి 15 వేల కోట్ల రూపాయలు కేటాయించడం శుభ పరిణామం అన్నా రు.పోలవరం ప్రాజెక్టు కు కూడా నిధులు మంజూరు చేసి త్వరితగతిన ప్రాజెక్టును పూర్తి చేస్తామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలమ్మ ప్రకటించడం హర్షించదగ్గ విషయం అన్నారు.ఎన్నడూ లేని విధం గా ఈసారి వార్షిక బడ్జెట్లో కేంద్ర సర్కార్ ఆంధ్రప్రదేశ్ కు వరాల జల్లు కురిపించ డంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు కీలకపాత్ర పోషించారని,ఇది రాష్ట్ర ప్రభుత్వ సాధించిన విజయమని కొనియాడారు.వార్షిక బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ రాష్టానికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించడానికి పాటుపడ్డ భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు,ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అలాగే మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మైలవరం పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు మన అమ్మకు మన చీర- సారె



**జగ్గయ్యపేట జులై 23 (వార్తప్రభ)**ఈ రోజు ఉదయం తొమ్మిది గంటల కు సమరసతసేవ పౌండేషన్ మరియు అర్యవైశ్య మహిళ విభాగం ఆధ్వర్యం లో జగ్గయ్యపేట నియోజకవర్గం లోని 74 గ్రామల నుంచి శ్రీలక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారికి సారె సమర్పణ జరుగును. కావున భక్తులు అందరూ బాగస్వాములు కావాలని సమరసతసేవ పౌండేషన్ మరియు అర్యవైశ్య మహిళ విబాగం వారు కొరుకుంటున్నారు. ఆషాఢ సారె సమర్పణలోఅమ్మవారికి చీర సారె,పసుపు కుంకుమ, పూలు పండ్లు మొదలగునవి సమర్పించి.తదుపరి అమ్మవారి పసుపు కుంకుమ తిరిగి అందుకొని అన్న ప్రసాదం స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రలు కాగలరని వారు కోరారు. వివరాలు కు 9912711401లేదా 9490851052 నెంబర్లకు ఫోన్ చేయాలని తెలిపారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన ప్రకాశం జిల్లా ప్రజా ప్రతినిధులు



**కనిగిరి జూలై 23 వార్తా ప్రభ ప్రతినిధి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తరువాత వెనుకబడిన ప్రకాశం జిల్లాను కేంద్ర బడ్జెట్లో వెనుకబడిన జిల్లాగా కేంద్ర మంత్రివర్యులు నిర్మల సీతారామన్ ప్రకటించడంపై ప్రకాశం జిల్లా మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోల బాల వీరాంజనేయ స్వామి, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కనిగిరిలో డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి సారథ్యంలోఎన్నికల శంఖారావం మొదలుపెట్టిన నారా చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని ప్రకాశం జిల్లా ప్రజా ప్రతినిధులు పేర్కొన్నారు.

## టార్గెట్ /డియస్సీ గ్రూప్ సభ్యుల సహకారంతో పదవతరగతి విద్యార్థులకు "రికార్డ్స్ " పంపిణీ



**భద్రాద్రికొత్తగూడెం జిల్లా జూలై 23:(వార్తా ప్రభ (ప్రతినిధి)** పాల్వంచ మండలంలోని కరకవాగు ప్రాథమిక పాఠశాలలో ఎస్.జీటి గా పని చేస్తున్న జి. సురేష్ అనే ఉపాధ్యాయుడు టెట్/డియస్సీ రాసే అభ్యర్థులకోసం వాట్సప్ గ్రూప్ క్రియేట్ చేసి ఉచితంగా ఆన్లైన్ కోచింగ్ ఇచ్చేవారు. అందుకు కృతజ్ఞతగా టెట్ లో అర్హత సాధించిన వారి సహకారంతో కొంత మొత్తాన్ని సేకరించి వాటితో పదవ తరగతి విద్యార్థులకు సుమారు ఎనిమిది వేల రూపాయల విలువైన రికార్డ్స్ అందించి, పదవ తరగతి లో స్కూల్ ఫస్ట్ వచ్చిన విద్యార్థిని బాణోత్ లిఖితకు వెయ్యి రూపాయలు, పేరూరి ప్రణీతకు ఐదువందల రూపాయలు ప్రోత్సాహక బహుమతిగా అందించారు. ఉపాధ్యాయుడు సురేష్ చేసిన కృషిని, సేవలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పూర్ణచంద్రరావు, సహచర సిబ్బంది, తదితరులు అభినందించారు.

## గుంపర్లపాడు హైస్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన డిఇఓ

**అనుమసముద్రంపేట జులై 23 (వార్తాప్రభ)** మండలంలోని గుంపర్లపాడు జడ్పీ హైస్కూల్ ను జిల్లా విద్యాశాఖాధికారి పివిజె రామారావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీచేసారు.ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్యక్రమంను పరిశీలించి స్వయంగా రుచి చూసి సంతృప్తి వ్యక్త పరిచారు.అలాగే



ఈ నెల 22వ తేది నుండి పాఠశాలలో జరుగుతున్న శిక్షసప్తాహ్ కార్యక్రమంలో రెండవరోజు చేస్తున్న ఎఫ్ఎల్ ఎన్ కృత్యాలు పరిశీలించారు.అలాగే పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగినది. అనంతరం పాఠశాల రికార్డులు పరిశీలించి యు డైస్ ప్లస్ లో వున్న రోల్ కు అటెండన్స్ రిజిస్టర్ లో వున్న రోల్ కు సరి పోవాలని సూచించారు. అలాగే బడి ఈడు పిల్లలను తిరిగి పాఠశాలలో చేర్పించడం దీర్ఘ కాలికంగా ఆబ్సెంట్స్ లేకుండా చూసుకోవడం తరగతి ఉపాధ్యాయుల భాధ్యత అని పేర్కొన్నారు.చదువులో వెనుకబడిన పిల్లలకు రెమెడియల్ క్లాసులు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులను సమావేశపరిచి సూచనలు సలహాలు ఇచ్చారు. పాఠశాల పనితీరుపై సంతృప్తి వ్యక్తపరిచారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి పోతులూరయ్య అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సుధీర్ బాబు మండల విద్యాశాఖధికారి డి. సాయిప్రసాద్ సిఆర్ఎంటి లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు,దగ్గు జ్వరం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

● : డా.చప్పిడి డా. బి.ఆర్ అంబేద్కర్



**రామచంద్రాపురం,జూలై 23 (వార్తాప్రభ)** : కోనసీమజిల్లా రామచంద్రాపురం పాత బస్టాండు వద్ద సుఖీభవ చారిటబుల్ ట్రస్టు, అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ స్వాతి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో ట్రస్టు అధ్యక్షులు నాగిరెడ్డి వెంకన్న, క్లబ్ అధ్యక్షులు అల్లె పెంకె గోవిందరాజు అధ్యక్షతన ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆరోగ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి, పాయకరావుపేట నియోజకవర్గం పరిశీలకులు అల్లె.డా.చప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అధిక వర్షాల కారణంగా ముంపు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అలాగే ఈ వరదలు వర్షాల కారణంగా డ్రైనేజీలు మన పరిసర ప్రాంతాల్లో నీరు నిలువ ఉండడం వల్ల దోమలు కీటకాలు అధికంగా చేరి సీజనల్ వ్యాధులు వైరల్ ఫీవర్ ఎక్కువగా ప్రభలుతున్నాయని ప్రజలంతా ఈ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అలాగే దగ్గు ఆయాసం జలుబు ఎటువంటి అనారోగ్యం కలిగిన వెంటనే దగ్గరలో ఉన్న వైద్యుని సంప్రదించి వైద్యుని సలహా మేరకు మందులను వాడాలని సూచించారు. అలాగే ప్రస్తుతం నిఫా వైరస్ వ్యాప్తి ఉందని దీని లక్షణాలు దగ్గు, జలుబు ఆయాసం అని ఈ వ్యాధి గబ్బిలాల వలన ఎక్కువగా సోకే ప్రమాదం ఉందని ప్రజలంతా ఈ వ్యాధి పట్ల అవగాహన కలిగి జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డా. చప్పిడి, డా. కె వి వి సత్యనారాయణ,సుమారు 550 మంది రోగులకు షుగర్ బిపి పరీక్షలను నిర్వహించి వారికి నెలకు సరిపడా మందులను ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనుం ఉపేంద్రనాథ్, జెడ్.సి.ముద్దన వెంకటేష్,నాగమణి, నక్కా చంద్రరావు,ఈతా ప్రసాద్,యాగా రాంబాబు,నేదూరి శేషగిరి,కొయ్య బంగారుబాబు,బుల్లి అబ్బులు, మహి,యాగా దుర్గ,నేదునూరి శ్రీనివాస్,గుండుపల్లి కృష్ణ, వాసంశెట్టి రమణ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ నిరాశపరిచింది - వైసీపీ నగర అధ్యక్షులు మల్లాది విష్ణు



**విజయవాడ,జూలై 23 (వార్తాప్రభ)** : కేంద్ర బడ్జెట్ పూర్తిగా నిరాశను మిగిల్చిందని వైసీపీ నగర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ లేదని.. ఏపీకి మరోసారి మొండిచేయే మిగిలిందని విమర్శించారు. తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న రాష్ట్రానికి కేవలం రూ. 15 వేల కోట్లు మాత్రమే ప్రకటించడం ఆశ్చర్యాన్ని కలిగించిందన్నారు. అది కూడా సాయంగా కాకుండా అప్పుగా ఇప్పిస్తామంటూ చెప్పడం విడ్డూరమన్నారు. ఎన్డీయేలో భాగస్వామ్యులై ఉంటూ రాష్ట్రానికి నిధులు రప్పించడంలో అటు చంద్రబాబు, ఇటు పవన్ కళ్యాణ్ వైఫల్యం చెందారని మల్లాది విష్ణు ఆరోపించారు. బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి ఎక్కడా ఏపీకి సంబంధించి నిర్దిష్టమైన ప్రకటనలు చేయకపోవడమే ఇందుకు నిదర్శనమన్నారు. ముఖ్యంగా ప్రత్యేక హోదా ఊసే లేదని.. విభజన హామీల ప్రస్తావన లేకపోవడం రాష్ట్ర ప్రజలకు తీవ్ర నిరాశను మిగిల్చిందన్నారు. కేంద్రంపై ఒత్తిడి తేవడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని.. ఆంధ్ర రాష్ట్ర ప్రజలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని మల్లాది విష్ణు అభిప్రాయపడ్డారు.

# బాధిత కుటుంబానికి ట్రూ హెల్పింగ్ హాండ్స్ సాయం



**హైదరాబాద్, జూలై 23 (వార్తాప్రభ)** : తెలుగులో ఎన్నో పాటలతో శ్రోతలను అలరించిన సాయి పావని భర్త సురేశ్ గుండెపోటుతో ఖైరతాబాద్ వాసవి ఆసుపత్రిలో చేరారు. అయితే చికిత్సకు సుమారు రూ.10 లక్షలపైనే ఖర్చు అవుతుందని చెప్పడం, అసలే కుటుంబం ఆర్థిక కష్టాల్లో ఉండటంతో సాయం చేయాలని కోరారు. ఈ విషయం తెలుసుకున్న ట్రూ హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు వెంటనే ఆసుపత్రికి చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రూ.5 వేలు ఆర్థిక సాయం అందించి మనోధైర్యం చెప్పారు. మరింత సాయం చేసేందుకు తమ సంస్థ తరఫున ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా దాతలు తమకి తోచినంత సాయం చేయాలని బాధిత కుటుంబానికి చెందిన ఫోన్ నెంబర్ 9441675680 వివరాలను చెప్పారు.వారి కుటుంబానికి అండగా ఉంటామని సంస్థ అధ్యక్షులు మారమోని శ్రీశైలం యాదవ్, ఉపాధ్యక్షులు గోగికర్ రోహిత్, ప్రధాన కార్యదర్శి మేకల కార్తిక్ యాదవ్, ట్రెజరర్ ముద్దాపురం అభిజ్ఞ గౌడ్, జాయింట్ సెక్రెటరీ బై కానీ శ్రీశైలం యాదవ్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు లోకేష్ మరియు వెంకట్ రావు లు తెలిపారు.

# నానుడి వర్షానికి కూలిన చావడి

● ప్రమాదం నుండి తప్పించుకున్న ఎద్దులు



**కోడూరు, జూలై 23 (వార్తాప్రభ)** : కోడూరు మండలం ఉల్లిపాలెం గ్రామంలో గత కొద్ది రోజులుగా పడుతున్న వర్షాలు కారణంగా బడే ధన రాజారావుకు చెందిన చావడి కుప్ప కూలింది. నానుడి వర్షాల కారణంగా మంగళవారం ఉదయం ఒక్కసారిగా చావడి – పడిపోయింది. చావిడిలో వున్నా ఎద్దులు త్రుటిలో ప్రమాదం నుంచి తప్పుకున్నాయి.




జుజ్జూరు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో దోమల నివారణ మందు స్ప్రే చేపట్టిన గ్రామపంచాయతీ సర్పంచి రామా వత్ కోటి, కార్యదర్శి సుబ్రహ్మణ్యం
-వీరులపాడు,జూలై 23 (వార్తాప్రభ) :

# ముమ్మురంగా పారిశుద్ధ్య పనులు




**జి.కొండూరు,జూలై 23 (వార్తాప్రభ)** : ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలంలోని గంగినేని పాలెం, తెల్లదేవరప్పాడు,కుంటముక్కల గ్రామాలలో ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్ లు పిల్లి రామారావు, వుమ్మడి ప్రసాద్, వంగూరి కుమారి ఆధ్వర్యంలో కార్యదర్శి డి.రామకృష్ణ పర్యవేక్షణ లో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు జరుగుతున్నాయి.డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్తాచెదారం, మురుగు ను తొలగిస్తున్నారు. డ్రైనేజీల పక్కన ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను సైతం తొలగించా రు.గ్రామాలలో ప్రజలకు వ్యక్తిగత శుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు.ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని గ్రామస్తులకు సూచించారు.

# బీసీల ఆరాధ్య దైవం మండల్ జయంతోత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

● రాష్ట్ర మంత్రులకు బీసీ నాయకుల వినతి



**అమరావతి, జూలై 23 (వార్తాప్రభ)** : రాష్ట్రంలో బీసీ బీపీ మండల్ మంత్రులు అనగానీ సత్యప్రసాద్ గౌడ్ ని, సత్య కుమార్ యాదవ్ ని బీసీ నేతలు మంగళవారం కలవడం జరిగింది. డిపి మండల్, బీపీ మండల్ ఫోటోలను అధికారికంగా పెట్టాలని, మండల్ జయంతోత్సవాలను ప్రభుత్వం అధికారం గా చేయాలని, సెలవు దినం ప్రకటించాలని, అన్ని జిల్లా హెడ్ క్వార్టర్స్ లో ప్రభుత్వమే నెలకొల్పాలని విజ్ఞప్తి చేశారు. రానున్న బడ్జెట్లో 50% నిధులను బీసీ సబ్ ప్లాన్ కు కేటాయించాలనీ కోరారు. బీసీ సబ్ ప్లాన్ ప్రకారం ఖర్చుపెట్టి లబ్ధిదారులకు అందజేయాలని తెలుగుదేశం అంటే బీసీలు, బీసీలు అంటే తెలుగుదేశం అని చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని బీసీ మంత్రులను వారు కోరారు. స్థానిక సంస్థల కార్పొరేషన్ల నామినేట్ పోస్టుల్లో బీసీల జనాభా దామాస ప్రకారం, కులాల నిష్పత్తి ప్రకారం కార్పొరేషన్ చైర్మన్, వివిధ నామినేట్ పోస్టులను 60 శాతం బీసీల కులాల జనాభాను బట్టి అన్ని కులాలకు సముచిత స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ బీసీ నాయకులు నర్రా సుబ్బయ్య , రిటైర్డ్ తహసిల్దార్ డివి సుబ్బారావు, అలా వీరు యాదవ్ లు పాల్గొన్నారు.

# ఉద్యోగుల 12 నెలల కష్టానికి ప్రతిఫలం 11 నెలల జీతమే

● కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉద్యోగులకు వ్యతిరేకంగానూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉన్నాయి ● ప్రభుత్వ ఉద్యోగులందరూ ఉన్నవాళ్లు కాదు ● పేదరికంలో పుట్టి ప్రభుత్వ ఉద్యోగం వస్తే అదనంగా వచ్చే సదుపాయాల కంటే కోల్పోయేవే ఎక్కువ. ● గత 11 సంవత్సరాల గా ఒకే స్లాబులతో ప్రభుత్వ ఉద్యోగులను ఇబ్బంది పెడుతున్న కేంద్ర ప్రభుత్వం ● నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్

**విజయవాడ,జూలై 23 (వార్తాప్రభ)** : గత పది సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల పట్ల మరియు వేతన జీవుల పట్ల ఎలాంటి కనికరం లేకుండా కఠినంగా వ్యవహరిస్తుందని ఈ ప్రభుత్వాలు కార్పొరేట్లకు అనుకూలంగా వేతన జీవులకు వ్యతిరేకంగా ఉన్నాయనేలా వ్యవహరిస్తున్నాయని వేతనజీవులు తన 12 నెలల కష్టంకు 11 నెలల జీతంతో సరిపెట్టే లా కేంద్ర ప్రభుత్వ ఆదాయ పన్ను విధానాలు ఉన్నాయని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కరణం హరికృష్ణ మరియు మాగంటి శ్రీనివాసరావు లు ప్రకటనలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఐశ్వర్యవంతుడు కాదనే సత్యాన్ని ఎప్పుడు పాలకులు తెలుసుకుంటారో అర్థం కావట్లేదని, పేదరికంలో పుట్టి ఎంతో వ్యయ ప్రయాసలకు ఓర్చి ప్రభుత్వ ఉద్యోగం సంపాదిస్తే సొంతంగా ఇంటిని నిర్మించుకోవడానికి కూడా ప్రభుత్వం సహకారం ఉండట్లేదన్నారు. ఆదాయపు పన్ను నుంచి వెసులుబాటు కల్పించకపోవడం బాధాకరమని అన్నారు. పాత పన్ను స్లాబుల్లో ఎలాంటి మార్పులు లేకుండా ఉండటం అంటే సిపిఎస్ ఉద్యోగులకు తీరని అన్యాయం జరిగినట్లేనన్నారు. 10 సంవత్సరాల క్రితం సిపిఎస్ ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ లో 50 వేల వరకు పన్ను మినహాయింపు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు అది కూడా లేకుండా చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త ఆదాయ పన్ను విధానాన్ని చూస్తే ఉద్యోగులందరూ తాము సంపాదించిన మూడు లక్షల తదుపరి ప్రతి రూపాయికి పన్ను చెల్లించాలి అనేటట్లుగా ఉందని ఇది విచారకరమన్నారు. ప్రతి ఉద్యోగి తన జీతంలో ప్రతినెల 10% ప్రత్యక్ష పొన్నుగా చెల్లించాల్సి వస్తుందని, అదే సిపిఎస్ ఉద్యోగ అయితే తన కాంట్రిబ్యూషన్ తో పాటు సుమారుగా 20% తిరిగి చెల్లించాల్సి వస్తుందని విచారం వ్యక్తం చేశారు. ప్రతి ఉద్యోగికి ఉండటానికి ఒక గృహము తన పిల్లల చదువు కు అయ్యే ఖర్చు తన సంపాదనలో అధిక శాతం ఉంటుందని కుటుంబ ఖర్చులు పోను పై వాటికి మినహాయిస్తే ఉద్యోగికి మిగిలేది ఏమీ లేదని పేర్కొన్నారు. సిపిఎస్ ఉద్యోగులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన ఈ బడ్జెట్లో ఎలాంటి ఊరటా లేదని, కనీస పెన్షన్ ,ఆసరా పెన్షన్ కంటే తక్కువగా వస్తుంటే ఆ పెన్షన్ కోసం తన కాంట్రిబ్యూషన్ గా 10% ప్రతినెలా ప్రభుత్వానికి తిరిగి చెల్లించాల్సిన అవసరం ఏంటో అర్థం కావట్లేదని ప్రతి ఉద్యోగి భావిస్తున్నారని అన్నారు. సామాన్య ఉద్యోగులు గురించి గత పది సంవత్సరాల నుంచి ఈ ప్రభుత్వం కనీసం ఆలోచన కూడా చేయలేదని విచారం వ్యక్తం చేశారు.

# కేంద్ర బడ్జెట్ జన రంజకం-కోయ సుధ



**మైలవరం,జూలై 23 (వార్తాప్రభ)** : కేంద్ర ప్రభుత్వం మంగళవారం ప్రవేశపెట్టిన 2024-2025 వార్షిక బడ్జెట్ జన రంజికంగా ఉందని యునైటెడ్ హ్యూమన్ రైట్స్ (ప్రొటెక్టర్స్) కౌన్సిల్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కోయసుధ అన్నారు.ఆమె మంగళవారం తన కార్యాలయంలో మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ కి అగ్రపీఠం వేశారన్నారు.అమరావతికి రూ.15,000 కోట్లు కేటాయించడం హర్షించదగ్గ విషయం అన్నారు.ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న తెలుగు ప్రజల గుండె చప్పుడు పోలవరం ప్రాజెక్టు కు కూడా నిధులు మంజూరు చేస్తామని చెప్పటం శుభ పరిణామం అన్నారు.ఈ బడ్జెట్ గత పది సంవత్సరాలు బడ్జెట్ కంటే భిన్నంగా ఉందని తెలిపారు. బంగారం, వెండి పై ఆరు శాతం కస్టమ్స్ పన్ను తగ్గించడంతో మధ్యతరగతి కుటుంబా లకు కొంత ఊరట అని ఆమె అన్నారు. క్యాన్సరు రోగులు ఉపయోగించే మందు ల ధరలు తగ్గించటం మంచి నిర్ణయం అన్నారు.విభజన చట్టం ప్రకారం హామీలను నెరవేర్చే దిశగా కేంద్ర బడ్జెట్ ఉందని వెల్లడించారు. మొబైల్ ఫోన్లు అనుబంధ పరికరాలపై 15 శాతం కస్టమ్స్ డ్యూటీ తగ్గిపోవడం వలన పేదవారికి కొంత వెసులుబాటు కలిగిందన్నారు.చాలా కాలం తర్వాత ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఇంత పెద్ద మొత్తంలో నిధులు కేటాయించడం రాష్ట్ర ప్రభుత్వ విజయమని కొనియాడారు.మూడు లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపు స్టాండర్డ్ ఎలక్షన్లు 50 వేల నుంచి రూ.75 వేల కు పెంచడం ఉద్యోగస్తులకు వ్యాపారస్తులకు లాభదాయకమని అన్నారు.రాష్ట్ర ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండే అవుటర్ రింగ్ రోడ్డు (ORR) నిర్మాణాకి సత్వరమే నిధులు కేటాయించడంతో ప్రజలకు రోడ్డు,రవాణా సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

# ఎన్డీఏ కూటమి నాయకుల చిత్రపటానికి పాలాభిషేకం

●కేంద్ర వార్షిక బడ్జెట్ లో ఏపి కి అధిక ప్రాధాన్యత ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేసిన టీడీపీ నాయకులు





**మైలవరం,జూలై 23 (వార్తాప్రభ)** : కేంద్ర ప్రభుత్వం మంగళవారం ప్రవేశపెట్టిన 2024-2025 వార్షిక బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అత్యధిక ప్రాధాన్యత కల్పించడం పట్ల స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మైలవరం పట్టణంలోని ప్రధాన కూడలిలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహాకూటమి నాయకులతో కూడిన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం పార్టీ నాయకులు మాట్లాడు తూ ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధికి 15 వేల కోట్ల రూపాయలు కేటాయించడం శుభ పరిణామం అన్నారు.పోలవరం ప్రాజెక్టు కు కూడా నిధులు మంజూరు చేసి త్వరితగతిన ప్రాజెక్టును పూర్తి చేస్తామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలమ్మ ప్రకటించడం హర్షించదగ్గ విషయం అన్నారు.ఎన్నడూ లేని విధం గా ఈసారి వార్షిక బడ్జెట్లో కేంద్ర సర్కార్ ఆంధ్రప్రదేశ్ కు వరాల జల్లు కురిపించ డంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు కీలకపాత్ర పోషించారని,ఇది రాష్ట్ర ప్రభుత్వ సాధించిన విజయమని కొనియాడారు.వార్షిక బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించడానికి పాటుపడ్డ భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అలాగే మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైలవరం పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘన సత్కారం కు కృతజ్ఞతలు





గురు పూర్ణిమ సందర్భంగా సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో జరిగిన గురుపూజ సత్కార కార్యక్రమంలో పాల్గొని అపూర్వ ప్రేమతో ఆశీర్వదించిన, అభినందించిన ప్రేమస్వరూపులు అందరికీ సహృదయ శుభాకాంక్షలు .. కృతజ్ఞతలు.

కవిగా, జర్నలిస్టుగా, సభా నిర్వహణ దక్షునిగా, రచయితగా, ఉపాధ్యాయునిగా, సాహిత్య సాంస్కృతిక కళా ప్రతినిధిగా సత్కరింపబడటం ఆనవాయితీ. ఆధ్యాత్మిక సంస్థలు కూడా ఆ గౌరవంతోనే ఆదరించాయి సత్కరించాయి. కానీ గురు అనుగ్రహం చేత మనో వైచిత్రి ప్రాప్తించి నాస్తికత్వం నుంచి ఆస్తికత్వం వైపు సాగిన ప్రయాణం గురించి ఆ బాటలో ఎదురైన గోసేవ భాగ్యం గురించి , ఆ గోసేవ కారణంగా సంప్రాప్తించిన విశిష్ట అనుభూతుల గురించి నేను ఎక్కువగా మాట్లాడను, ఆ సంగతులు ఎవరికీ తెలియదు అని నా దారిన నేను నా పని చేసుకుంటూ వెళ్తున్నాను. కానీ అర్థరాత్రి అపరాత్రి అనక కళా సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలు పూర్తయ్యాక నిశి రాత్రి సమయంలో కూడా నేను గోశాలలో గడుపుతున్న సంగతి, అక్కడే నా రచనా వ్యాసంగం చేస్తున్న సంగతి గమనిస్తున్న మహనీయులు ఉన్నారని ఈరోజే తెలిసింది. ఆంతరంగికులకు తప్ప అందరికీ తెలియని నా ఆనందాత్మక భక్తి ప్రపంచాన్ని నిత్యం ప్రభావితం చేసే గురుపరంపర పట్ల సర్వశ్య శరణాగతి తత్వాన్ని ఈరోజు గురుపౌర్ణమి సందర్భంగా సత్య సాయి సేవా సంస్థల నిర్వాహకులు చలసాని అన్నపూర్ణ గారు..కొలుసు రవికుమార్ వారి కృష్ణా జిల్లా సత్యసాయి ట్రస్టు కార్యవర్గం ఆధ్వర్యంలో గురుశిష్య పరంపర కు ఉదాహరణగా మా దంపతులకు ఊహకందని ప్రేమాభిషేకం జరిపారు. మనో వికాసం, ఆధ్యాత్మిక ప్రయాణం, నాపట్ల వ్యక్తిగత అధికారం కలిగిన మిత్రులను సత్యసాయి ట్రస్టు వారే ఆహ్వానించటం, వారంతా అత్యంత దయా హృదయంతో కార్యక్రమంలో పాల్గొని, వారి పద్యగానం, కవితా గానం, మధురమైన మాటల ద్వారా నన్ను ఆలాపించటం ఈరోజును మరపురాని రోజుగా చేసింది. ఈ సత్కారం మాయ అని నాకు తెలుసు. కానీ రూప రస గంధాలతో నిండిన ఈ ప్రపంచం నుంచి మనలను వేరు చేసుకోలేం. శరీరం కలు ధర్మ సాధనం. అది ఉన్నంతకాలం ఇవీ ఉంటాయి. ముఖ్యంగా నాకు ఆశ్చర్యానందాన్ని ఇచ్చిన అంశం... నిత్యం కోట్లాది రూపాయల వ్యాపార లంపటంలో తలమునకలై.. కర్మయోగి గా ఇప్పటికి 3.30 కోట్ల రూపాయలు దానధర్మాలకు సహాయ, అన్నదాన విద్యాదాన కార్యక్రమాలకు వెచ్చించి, మధ్యతరగతి ఇంటి కలలను సాకారం చేస్తూ సామాన్య జీవితం గడుపుతూ, రేపు అపార్ట్మెంట్ పనికి కోటి రూపాయలు ఎలా తేవాలి అని టెన్షన్ ఎదుర్కొనే మా మిత్రులు మాటూరి రంగనాథ్ ?? నాకు సత్యసాయి ట్రస్టు నుంచి సన్మాన పత్రం అందించాలని మిత్రులను రాయమని కోరారు. మాయ ఏమిటంటే వారంతా లౌకిక కార్యక్రమాల మాయలో బిజీలో పడిపోయారు. ఎందరికో నా కలంతో సన్మానపత్రాలు రాసి ఇచ్చాను. కానీ భగవంతుడు గొప్ప వాడు. అసహాయ స్థితిలో రంగనాథే స్వయంగా ఆ సన్మానపత్రం రాయాలని దేవుడు నిర్ణయించాడు. తన కోట్ల రూపాయల టెన్షన్ పక్కన పెట్టి విధికి తలవంచి నా జీవితాన్ని కమండలంలో బంధించే పనిని రంగనాథుడు అద్భుతంగా పూర్తి చేశారు. ఆయన రాసిన సన్మాన పత్రాన్ని కొలుసు రవికుమార్ తన మధుర కంఠంతో చదువుతుంటే ఆహూతులకు సినిమా కనిపించింది. అందరికీ ఆధ్యాత్మిక భావాలు ఉంటాయి. భగవద్భక్తి మానవ జీవిత ఉచ్ఛ్వాస నిశ్వాస గా ఉండాలి. ఏ బ్రహ్మ పదార్థం నుంచి వచ్చామో అది మరిచి పోయాం. మన సొంత సిద్ధాంతాలు పెట్టుకున్నాం. ఏదో ఒక రోజు మనసు చలిస్తుంది. వాస్తవం తెలుస్తుంది. మనిషి మారతాడు. కర్మఫలం క్షాళన చేసుకుని తిరిగి తను వచ్చిన చోటుకు వెళతాడు. గురువు ఆ బాటలో నడిపిస్తాడు. అందుకే గురువు అవసరం. సద్గురువు దొరకటం దుర్లభం. బురిడీ బాబాలు స్వామీజీలు దేశాన్ని కప్పేశారు. వారంతా బాధ గురువులే తప్ప బోధ గురువులు కాదు. పరమాచార్య పరంపరను, కారణజన్ములైన మహాస్వామి వంటి వారిని,

సదాశివ సమారంభం
వ్యాస శంకర మాధ్యమాం
అస్మదాచార్య పర్యంతాం
వందే గురుపరంపరాం...

గుర్తు చేస్తూ మత్ గురుదేవులు, సిద్ధ పురుషులు, శ్రీశ్రీశ్రీ దేవీ దేవతా కరుణాయుత హర్షముతో ప్రసాదించ బడిన(వారి నామం వేరు) వారి కృపతో లభించిన నా జీవిత భాగ్యాన్ని సభలో సంక్షిప్తంగా స్మరించాను. హాజరైన వారి హృదయాలు ఆర్ద్రమయ్యాయి.

జై గురుదేవ
జై గోమాత

-డాక్టర్ ఎమ్మెస్వీ సత్యనారాయణ బాబు (కపర్ది)

# రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ వారి ఆధ్వర్యంలో 'ఐ లవ్ గుడివాడ' కార్యక్రమం నిర్వహణ




**గుడివాడ,జూలై 23 (వార్తాప్రభ) :** రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ వారి ఆధ్వర్యంలో స్థానిక 6వవార్డు, ఎన్‌టిఆర్ కాలనీల నందు 'ఐ లవ్ గుడివాడ' కార్యక్రమంలో భాగంగా క్లీన్ & గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పిలుపు మేరకు స్థానిక ఎన్టీఆర్ కాలనీలోని రామాలయం వీధి, ఫిషర్స్ మెన్ కాలనీ, స్మశానం రోడ్డుల నందు మున్సిపల్ పారిశుధ్య కార్మికుల తో కలసి రోటరీ సభ్యులు పిచ్చి మొక్కలు, ముళ్లపొదలు తొలగించుట, డ్రైన్లు పూడిక తీయుట, ఖాళీ స్థలములలో పారవేసిన చెత్తను తొలగించుట మొదలైన శానిటేషన్ పనులు చేయడం జరిగింది. తొలుత రోటరీ అధ్యక్ష కార్యదర్శులైన టి.ఎన్.రాజశేఖర్, జి.కిరణ్ బాబు లు క్లబ్ పబ్లిక్ ఇమేజ్ కమీటి చైర్ పొన్నూరు రామకృష్ణ, కమిటీ సభ్యుడు ఏఎస్‌వి ఎన్.మారుతీ కుమార్ ల ఆధ్వర్యంలో సభ్యులు ఘుమారు 20 మంది ఐ లవ్ గుడివాడ ప్లకార్డులు, బ్యానర్లతో ఊరేగింపుగా ఎన్టీఆర్ కాలనీ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ క్రమంలో వార్డు ప్రజలకు క్లీన్ & గ్రీన్, ఐ లవ్ గుడివాడ, పచ్చదనం –మొక్కలు నాటడం వంటి విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు కొత్తపల్లి వెంకటేశ్వరరావు, వల్లూరుపల్లి రామకృష్ణ, ముళ్ళపూడి రమ–ణమూర్తి, అడుసుమిల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావు, బలుసు శంకరరావు, గన్నమనేని వెంకటేశ్వరరావు, ఎన్.వై. మాధవకుమార్, నరహరిశెట్టి ప్రసాద్, ఐ లవ్ గుడివాడ టౌన్ కో–ఆర్డినేటర్ ఎన్. శివశంకర్, విస్సంశెట్టి కృష్ణ కిషోర్, వార్డు సచివాలయ సెక్రటరీ విజయలక్ష్మి మరియు వార్డు పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# భగవత్‌గీత పోటీల్లో త్రివేణికి బంగారు పతకాలు






**గుడివాడ,జూలై 23 (వార్తాప్రభ) :** ఇటీవల మైసూర్‌లో జరిగిన భగవద్గీత జాతీయస్థాయి పోటీలలో త్రివేణి విద్యార్థి కె.వెంకటనాగ అక్షయకు బంగారు పతకం, యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక కైకల కళామందిరంలో జరిగిన యోగ ప్రాముఖ్యత – ప్రయోజనాలపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో తమ విద్యార్థి ఎం. దివ్యశ్రీ కి ప్రధమ బహుమతి, పి. మోక్షితక్ కు ద్వితీయ బహుమతులు సాధించారనీ పాఠశాల ప్రిన్సిపల్ ఎన్. శివశంకర్ తెలిపారు. మంగళవారం స్థానిక పాటిమీద గల త్రివేణి ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో వివిధ పోటిలలో బహుమతులు సాధించిన విద్యార్థులకు అభినందించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శంకర్ మాట్లాడుతూ జాతీయస్థాయి, రాష్ట్రస్థాయిలలో జరిగిన వివిధ పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు బంగారు, ప్రధమ స్థానంల్లో నిలిచి బహుమతులు సాధించడం గుడివాడకే గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రజల ఆశాకిరణంగా 2024 -2025 కేంద్రబడ్జెట్..

- బిజెపి కృష్ణాజిల్లా అధ్యక్షులు గుత్తికొండ శ్రీరాజబాబు

**బడ్జెట్‌లో తొమ్మిది అంశాలకు ప్రాధాన్యం.. 1. వ్యవసాయంలో ఉత్పాదకత 2. ఉపాధి, సామర్థ్యం అభివృద్ధి 3. సంపూర్ణ మానవ వనరుల అభివృద్ధి. సామాజిక న్యాయం 4. తయారీ, సేవలు 5. పట్టణాభివృద్ధి 6. శక్తి భద్రత. ఇంధన భద్రత 7. మౌలిక సదుపాయాలు 8. ఆవిష్కరణ, పరిశోధన, అభివృద్ధి 9. తదుపరి తరం మెరుగుదల..**




**గుడివాడ,జూలై 23 (వార్తాప్రభ) :** ఈరోజు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన 2024 -25 కు సంబంధించిన బడ్జెట్‌ని దేశ ప్రజల ఆశాకిరణంగా భావిస్తున్నామని కృష్ణాజిల్లా బిజెపి అధ్యక్షులు గుత్తికొండ శ్రీ రాజబాబు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈరోజు ప్రవేశపెట్టి బడ్జెట్ అన్ని రంగాల ప్రజలకు ఆశాజనకంగా ఉందని ముఖ్యంగా ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక అభిమానం చూపించి బడ్జెట్లో పెద్దపీట వేశారని గత ప్రభుత్వం రాజధానిని విచ్ఛిన్నం చేసి మూడు రాజధానులు అని ప్రకటనలు చేసి అపహాస్యం చేసిన అమరావతి రాజధాని కి కేంద్రం పెద్ద మనసుతో 15 వేల కోట్ల రూపాయలు పైగా నిధులను ఈ ఆర్థిక సంవత్సరంలో కేటాయించి ఇంకా అవసరమైన విధులను ఇస్తామని ప్రకటించడం, ఆంధ్రుల జీవనాడి అయిన పోలవరానికి సత్వరమే నిర్మాణాన్ని వేగవంతం చేసే విధంగా నిధులను కేటాయించిందని ప్రత్యేకంగా పన్నులు కట్టే మధుపరులకు అనేక రకాల ఉపశమనం కల్పించిందని ముఖ్యంగా వ్యవసాయానికి పెద్దపీట వేసిందని కొనియాడారు. మచిలీపట్నం పార్లమెంట్ కన్వీనర్ సూరే లక్ష్మీనారాయణ (గాంధీ) మాట్లాడుతూ ఆర్థిక మంత్రి సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో మన రాష్ట్రానికి దేశంలో ఏ రాష్ట్రానికి ఉన్నటువంటి నిధులను కల్పించారని ముఖ్యంగా అమరావతి పోలవరం ఆర్థిక కారిడార్లు, నైపుణ్యాభివృద్ధి నిరుద్యోగులకు పారిశ్రామిక రంగాల్లో అభివృద్ధి కల్పించడం ద్వారా మన రాష్ట్రంలో నిరుద్యోగమే లేకుండా చేయడానికి కృషి చేస్తున్నారని అలాగే ఉత్తరాంధ్ర రాయలసీమ మరియు ప్రకాశం జిల్లాలో ప్రత్యేక నిధులు ద్వారా ఆ జిల్లాలను అభివృద్ధి చేయడంలో మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుచూపు చొరవతో ఈ రాష్ట్రానికి ప్రత్యేక నిధులు కేటాయించిందని కొనియాడారు. ముఖ్యంగా ముద్ర యోజన పథకం కింద గతంలో పది లక్షల రూపాయల లోపు మాత్రమే రుణాలు తీసుకునేందుకు విసిరిపాటు ఉందని ఇప్పటినుండి ఆ పరిమితిని 20 లక్షలకు పెంచిందని కనుక చిన్న చిన్న వ్యాపారస్తులు ముద్ర లోన్ తీసుకుని వ్యాపారం అభివృద్ధి చేసుకోవాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి అంగడాల సతీష్ మాట్లాడుతూ గత ఎన్నికలలో వైసీపీని చావు దెబ్బ కొట్టి ఎన్డీఏ కూటమిని ఎన్నుకున్న ప్రజలకు కేంద్ర ప్రభుత్వం వెన్నుదన్నుగా ఉందని అనేక రంగాలలో మన రాష్ట్రానికి పెద్దపీటు వేసిందని నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ఈ ప్రాంత ప్రజలకు హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతుందని కొనియాడారు. పట్టణ అధ్యక్షులు యర్రపోతు అర్జున్ మాట్లాడుతూ మన రాష్ట్ర అభివృద్ధికి ఈ బడ్జెట్ లో అనేక రకాలుగా నిధులను కేటాయించడం ద్వారా ఈ ప్రాంత అభివృద్ధి పట్ల భారతీయ జనతా పార్టీకి ఉన్న చిత్తశుద్ధి ప్రజలు గమనించాలని ఈ బడ్జెట్‌ను రూపకల్పన చేసిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

# మహేష్‌బాబుకు వార్నింగ్ ఇచ్చిన పొలిటీషియన్




సూపర్ స్టార్ మహేష్ బాబు ఎన్ని సూపర్ హిట్ సినిమాలు చేసినప్పటికీ ఎప్పుడూ హిందీవైపు చూడలేదు. ఎంతోమంది అగ్ర దర్శకులు, నిర్మాతలు హిందీలో చేయాలని, రూ.కోట్లలో పారితోషికం ఇస్తామంటూ ఒత్తిడి తెచ్చినప్పటికీ ఆ అవకాశాలను సున్నితంగా తోసిపుచ్చాడు. ప్రస్తుతం రాజమౌళి దర్శకత్వంలో పాన్ వరల్డ్ సినిమా చేయబోతున్నాడు. దీనికి సంబంధించి అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. తనను తాను మహేష్ బాబు ఈ సినిమా కోసం మలచుకుంటున్నాడు. మహేష్ బాబు పుట్టినరోజుకు దీనికి సంబంధించిన వార్త అధికారికంగా వచ్చే అవకాశం ఉంది. కృష్ణ తర్వాత చెప్పేది అతనే మొదటి నుంచి మహేష్ బాబు ఏ సినిమా చేసినా అది బాగుందా? లేదా? సినిమా హిట్ అవుతుందా? ఫ్లాప్ అవుతుందా? అని సరిగ్గా అంచనా వేసి చెప్పగలిగేది కేవలం ఆయన తండ్రి సూపర్ స్టార్ కృష్ణ ఒక్కరే. ఆయన ఏది చెబితే అదే జరుగుతుంది. సినిమా ఆడుతుందంటే ఆడుతుంది.. ఫ్లాప్ అవుతుందంటే ఫ్లాప్ అవుతుంది. తన తండ్రి అంచనా ఎప్పుడూ తప్పలేదని మహేష్ బాబు ఎన్నోసార్లు, ఎన్నో ఇంటర్వ్యూల్లో చెప్పారు. అలాగే కృష్ణతోపాటు మరొక వ్యక్తి కూడా మహేష్ బాబు సినిమాలను చూస్తారు. ఆయన కూడా సినిమా చూసి బాగుందంటే బాగుందని, లేదంటే బాగోలేదని నిర్మొహమాటంగా చెబుతారు. సినిమా చూసి ఆయన ఏం చెబుతాడా? అనే టెన్షన్ తనకు ఉంటుందని పలు ఇంటర్వ్యూల్లో మహేష్ బాబు చెప్పారు. మహేష్ బాబుకు మంచి స్నేహితుడు ఇంతకీ ఆ రెండో వ్యక్తి ఎవరంటే సినిమా వ్యక్తి కాదు.. పొలిటీషియన్.. రాజకీయ నాయకుడు.. ఎవరో కాదు.. తెలంగాణ మాజీ మంత్రి కేటీఆర్. మహేష్ బాబుకు స్నేహితుడు. మహేష్ ప్రతి సినిమాను ఆయన చూసి బాగుందా? లేదా? అని చెప్పేస్తారు. అలాగే శ్రీను వైట్ల దర్శకత్వంలో చేసిన ఆగడు సినిమా చూసిన కేటీఆర్ వెంటనే ప్రిన్స్ కు ఫోన్ చేసి ఇలాంటి చెత్త సినిమాలు చేయొద్దు.. చేస్తే బాగోదు అని నేరుగా వార్నింగ్ ఇచ్చారు. కేటీఆర్ సినిమా చూశారు అంటే కచ్చితంగా తాను తీవ్ర ఒత్తిడి గురవుతానని, ఆగడు సినిమా చూసిన తర్వాత ఇటువంటి చెత్తసినిమాలు ఆపేయ్ అంటూ కేటీఆర్ వార్నింగ్ ఇచ్చారని మహేష్ బాబు చెప్పారు. తనకు ఎంతో మంచి స్నేహితుడని చెప్పారు. భరత్ అనే నేను సినిమా విడుదల సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మహేష్ బాబు ఈ విషయాన్ని చెప్పారు. తాజాగా అది ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరలవుతోంది. ఆగడు సినిమా భారీ డిజాస్టర్ గా నిలిచి అభిమానులను తీవ్రంగా నిరాశపరిచింది.

# అంబానీ పెళ్లికి రూ.40 కోట్ల ఖరీదైన భవనం గిఫ్ట్‌గా ఇచ్చిన స్టార్ హీరో ..?



రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్, ముఖేష్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ , పారిశ్రామికవేత్త వీరేన్ మర్చంట్ కుమార్తె రాధిక మర్చంట్‌ను జూలై 12న వివాహం చేసుకున్నారు.అనంత్ అంబానీ, రాధిక మర్చంట్‌లు వివాహం బంధంతో ఒక్కటయ్యారు. అంబానీ ఇంట మూడురోజులపాటు పెళ్లి వేడుకలకు దేశ, విదేశాలకు చెందిన వ్యాపారవేత్తలు, రాజకీయ ప్రముఖులు, ఇతర రంగాల్లోని సెలబ్రిటీలంతా ఈ వివాహానికి తరలివచ్చారు. ముంబయిలోని వీధులన్నీ అతిథులతో నిండిపోయాయి.దాదాపుగా 2500 మంది ముఖ్యఅతిథులుగా వచ్చారని తెలుస్తోంది. ముఖ్యంగా బాలీవుడ్ సెలబ్రిటీలు అంబానీ ఇంట పెళ్లిలో తెగ సందడి చేశారు. తెలుగు చిత్ర పరిశ్రమకు చెందిన హీరోలు సైతం ఈ వివాహానికి రావడం జరిగింది. టీమిండియా క్రికెటర్లు , మాజీ ఆటగాళ్లు సైతం ఈ వివాహ వేడుకకు హాజరయ్యారు. దాదాపు మూడు నెలలుగా ఈ వివాహ వేడుకలు జరిగాయి. అలాగే ఈ పెళ్లికి రూ.5000 కోట్లు ఖర్చు అయ్యాయి. అంబానీ ఆస్తుల్లో రూ.5000 కోట్లు అంటే 0.05 శాతం మాత్రమే.ఇది వారికి చాలా అంటే చాలా చిన్న ఖర్చు.ఇదిలా ఉంటే అనంత్ అంబానీ, రాధిక మర్చంట్ దంపతులకు బాలీవుడ్ సెలబ్రిటీలు ఖరీదైన గిఫ్టులు ఇచ్చారనే వార్త ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. బాలీవుడ్ నివేదిక ప్రకారం ..షారుఖ్ ఖాన్ అనంత్ , రాధిక దంపతులకు ఫ్రాన్స్‌లో రూ. 40 కోట్ల విలువైన విలాసవంతమైన అపార్ట్‌మెంట్‌ను బహుమతిగా ఇచ్చారని సమాచారం. బచ్చన్ కుటుంబం రూ.30 కోట్ల విలువైన పచ్చ నెక్‌లీస్ ఇచ్చారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఆకాష్ అంబానీకి అత్యంత సన్నిహితులైన అలియా భట్, రణబీర్ కపూర్ దంపతులు రూ.9 కోట్ల విలువైన మెర్సిడెస్ కారును కొత్త జంటకు బహుకరించారు.అంతేకాదు సల్మాన్ ఖాన్ రూ.15 కోట్ల విలువైన స్పోర్ట్స్ బైక్‌ను బహుమతిగా ఇచ్చారు. రణవీర్ సింగ్ మరియు దీపికా పదుకొణె రూ. 20 కోట్ల విలువైన కస్టమైజ్డ్ రోల్స్ రాయిస్‌ను ఇచ్చినట్టుగా తెలుస్తోంది.కత్రినా కైఫ్ మరియు విక్కీ కౌశల్ అనంత్ , రాధిక దంపతులకు రూ. 19 లక్షల విలువైన బంగారు గొలుసును బహుమతిగా అందించారు.

# కులమత ఘర్షణలతో పచ్చని పల్లెటూరులను చిన్నాభిన్నం చేయకండి

- రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్



**కృత్తివెన్ను,జూలై 23 (వార్తాప్రభ) :** తమ నివాస స్థలాన్ని దౌర్జన్యంగా ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ చిన్న గొల్లపాలెం దళితులు రాష్ట్ర ఎస్సీ కమిషనర్ మారుమూడి విక్టర్ ప్రసాద్ కి వారం రోజుల క్రితం ఫిర్యాదు చేసిన విషయం విదితమే! చిన్న గొల్లపాలెం నల్లగంగుల వారి పేట దళిత పెద్దలు అభ్యర్థించడంతో రాష్ట్ర ఎస్సీ కమిషనర్ మారుమూడి విక్టర్ ప్రసాద్ ఈరోజు కృత్తివెన్ను మండలంలోని చిన్న గొల్ల పాలెం గ్రామానికి ఆర్డీవో డి.ఎస్.పి సి ఐ ఎస్ ఐ మరియు ఎమ్మార్వో తదితర అధికారులతో విచ్చేసి సమస్యను పరిష్కరించేందుకు ఉపక్రమించారు. చిన్న గొల్లపాలెం పంచాయతీ పరిధిలో గల ఆర్ఎస్ నంబర్ 572 నందు గల అన్సర్వేడ్ భూమి ని కొంతమంది బీసీ కులస్తులు దళితులపై దౌర్జన్యం చేసి, వారి నివాస స్థలాలను ఆక్రమించుకోవడం సరికాదని తేల్చి చెప్పారు. ఇరు వర్గాల వారితోనూ మాట్లాడి కులాలకు అతీతంగా మతాలకు అతీతంగా కలసి మెలిసి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ ముందు తాను ఒక మనిషిని అనే విషయాన్ని గుర్తించి, తనతో పాటు నివసించే ప్రతి ఒక్కరూ తన వంటి వారే అని గుర్తు ఎరిగి, మానవత్వంతో మెలగాలని కోరారు. చక్కని ప్రశాంత వాతావరణం కలిగిన ఈ దీవిలో కక్షలు పక్షపాతాలతో ఉండొద్దని ఆయన సూచించారు. త్వరలోనే ఇరు వర్గాల పెద్దలతో ఒక కమిటీని ఏర్పాటు చేసి సమస్యకు పరిష్కారం చూపుతానని ముఖ్యంగా దళితులకు న్యాయం చేస్తానని విక్టర్ ప్రసాద్ తెలియజేశారు. తమ సమస్యకు పరిష్కార మార్గం రాష్ట్ర ఎస్సీ కమిషనర్ వారి ద్వారానే దొరుకుతుందని వారు అభ్యర్థించడంతో తాను సంబంధిత అధికారులతో రావడం జరిగిందని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ప్రకారం చట్ట ప్రకారంగా చర్యలు తీసుకుని తగు న్యాయం చేస్తానని రాష్ట్ర ఎస్సీ కమిషనర్ మారుమూడి విక్టర్ ప్రసాద్ ఉద్ఘాటించారు. తమ సమస్యకు పరిష్కారం మార్గం చూపే క్రమంలో తమ గ్రామానికి అధికారులతో పాటు విచ్చేసిన రాష్ట్ర ఎస్సీ కమిషనర్ కు గ్రామస్తులు మరియు మండల దళిత సంఘాలు ధన్యవాదాలు తెలిపారు.

# మాంటిస్సోరి టీచర్ కావూరి శ్రీధర్‌ను అభినందించిన డివైఈఓ బాలాజీ



**గుడివాడ,జూలై 23 (వార్తాప్రభ) :** గురు పౌర్ణమి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు గా గుడివాడ పట్టణం మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా సేవలందిస్తున్న కావూరి శ్రీధర్ ను ఎంపిక చేసి "వ్యాస మహర్షి" పురస్కారాన్ని 21వ తేది (ఆదివారం) న కర్నూలు పట్టణంలోని టి జి వి కళాక్షేత్రము నందు అందించారు. శ్రీ కావూరి శ్రీ ధర్ పురస్కారాన్ని హిందూ ఉపాధ్యాయ సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు మహేష్ దేగల మరియు కర్నూలు వాస్తవ్యులు సాంకేతిక మరియు ఫార్మసీ విద్యాసంస్థల అధినేత కె వి సుబ్బారెడ్డి చేతుల మీదుగా శాలువా, ప్రశంసా పత్రము, మెమొంటోను అందజేశారు. ఈ పురస్కారాన్ని గుడివాడలో మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు సాధారణ పర్యవేక్షణ నిమిత్తం విచ్చేసిన గుడివాడ ఉప విద్యాశాఖ అధికారి 2 బి. బాలాజీ శాలువా ను మెమెంటో ను, ప్రధానోపాధ్యాయులు జి.పద్మావతి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. డివైఈఓ బాలాజీ మాట్లాడుతూ మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెదేపా కార్యకర్త కుటుంబానికి లితీష్ ఆర్థిక సాయం

- బాధిత కుటుంబానికి రూ.5000 లు అందజేసిన లంక లితీష్



**మైలవరం,జూలై 23 (వార్తాప్రభ) :** మైలవరం పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త బెల్లంకొండ నరసింహారావు అనారోగ్యంతో మృతి చెందారు.దీంతో స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు నరసింహారావు కుటుంబానికి పార్టీ యువ నాయకులు లంక లితీష్ రూ.5000 లు ఆర్థిక సాయాన్ని పట్టణ నాయకులు తో కలసి మంగళవారం అందజేశారు.అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు.నరసింహారావు మృతి పార్టీకి తీరని లోటు అని లితీస్ అన్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వారిలో మల్లెల రాధాకృష్ణ, వేముల అంకరాజు, దూరు బాలకృష్ణ, బుడిపూడి వెంకటరావు,పరికల సాంబయ్య, వడ్డెర సంఘం అధ్యక్షుడు గుంజి మహేశ్వరరావు , దస్తు, ఓర్సు గంగరాజు,వార్డ్ మెంబర్ మల్లెల దుర్గారావు,బత్తుల కొండలు, షేక్. మమ్ము ,అంకరాజు, పోతురాజు శ్రీను, పాకలపాటి వెంకటేశ్వరరావు , శివ, జమలయ్య, మురళి, చల్ల గంగరాజు, నాగరాజు తదితరులు ఉన్నారు.

# జనరంజకంగా ఉన్న కేంద్ర బడ్జెట్

- మాజీ ఉపసభాపతి బూరగడ్డ వేదవ్యాస్ ప్రశంసలు



**పెడన,జూలై 23 (వార్తాప్రభ) :** కేంద్ర ప్రభుత్వం మంగళవారం ప్రవేశపెట్టిన 2024 2025 వార్షిక బడ్జెట్ జన రంజికంగా ఉందని మాజీ డిప్యూటీ స్పీకర్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ వేదవ్యాస్ ఓ ప్రకటనలో తెలియచేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ కి అగ్ర పీట వేసి అమరావతికి రూ.15 వేల కోట్లు కేటాయించడం పట్ల ఆంధ్ర ప్రజలందరూ కూడా హర్ష వ్యక్తం చేస్తారని అన్నారు.కాలంగా ఎదురుచూస్తున్న తెలుగు ప్రజల గుండెచప్పుడు పోలవరం ప్రాజెక్టు కూడా నిధులు మంజూరు చేస్తామని చెప్పటం స్వాగతించదగిన విషయమని తెలియచేసారు.అదేవిధంగా బంగారం వెండి పై ఆరు శాతం కస్టమ్స్ పన్ను తగ్గించడం మధ్యతరగతి కుటుంబాలకు వూరట అని క్యాన్సరు రోగులు ఉపయోగించే మందులు ధరలు తగ్గించటం మంచి నిర్ణయం అని వేదవ్యాస్ హర్షం వ్యక్తం తెలియచేసారు.అదేవిదంగా విభజన చట్టం ప్రకారం హామీని నెరవేర్చే దిశగా కేంద్ర బడ్జెట్ ఉందని అన్నారు. మొబైల్ ఫోన్లు అనుబంధ పరికరాలపై 15 శాతం కస్టమ్స్ డ్యూటీ తగ్గిపోవడం వలన పేదవారికి వూరట అని అన్నారు.చాలా కాలం తర్వాత ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం పెద్ద స్థాయిలో నిధులు కేటాయించడం కూటమి విజయమని అన్నారు.మూడు లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపు స్టాండర్డ్ ఎలక్షన్లు 50 వేల నుండి 75 వేల రూపాయలు పెంచడం ఉద్యోగస్తులకు వ్యాపారస్తులకు లాభదాయకమని అన్నారు.

# కార్పోరేట్లకు అనుకూలంగా ఉన్న.. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్..

- సిఐటియు కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌సిపి రెడ్డి



**గుడివాడ,జూలై 23 (వార్తాప్రభ) :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పోరేట్లకి అనుకూలంగా ఉంది. బడ్జెట్ ద్వారా ధరలో నియంత్రించడం కానీ ఈ బడ్జెట్ ద్వారా సామాన్యులకు ఆ మేలు జరగడం కానీ ఈ బడ్జెట్లో లేదు ఆంధ్రప్రదేశ్‌కు వచ్చేటప్పటికి అమరావతి రాజధానికి 12,000 కోట్లు రూపాయలు వివిధ సంస్థల నుంచి అప్పులు ఇప్పిస్తామని చెబుతున్నారు ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే అప్పుల సుడిగుండంలో ఉంది అలాంటి ఆంధ్రప్రదేశ్‌కి ఈ అప్పులు ఇప్పించడం వల్ల ఇంకా ఆర్థిక భారం పెరిగే పరిస్థితి ఉంటుంది కానీ పెద్దగా ఉపయోగపడదు అట్లాగే పోలవరానికి 12,000 కోట్లు కావాలని మన రాష్ట్ర మంత్రివర్గం తెలిపింది. ఆ బడ్జెట్లో లేదు అట్లాగే ప్రత్యేక హోదా కానీ విభజన హామీలు గాని ఆంధ్ర రాష్ట్రానికి ఆ బడ్జెట్లో ఎలాంటి సీతారామను ప్రకటించిన పరిస్థితి లేదు కాబట్టి ఇప్పటికి కూడా ఆంధ్ర రాష్ట్రానికి ఈరోజు ఆంధ్ర రాష్ట్రాన్ని బాగా అప్పుల మహిమ అయిపోయింది ఇబ్బందుల్లో ఉందని రాష్ట్ర ప్రభుత్వం చెబుతా ఉంది కాబట్టి అంతా జగన్ ఏదో దోసేసాడు అని దట్టి చెబుతున్నారు అయినా బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసిన వాటాలో తెచ్చుకునే దానికి ఎలా ఈ గెలిచిన ఎంపీలు అందరూ కృషి చేయాలి కాబట్టి ఆంధ్ర రాష్ట్రానికి విభజన హామీల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసేటట్టు కూడా ప్రయత్నం చేయాలని డిమాండ్ చేసారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించండి

- డిఎం అండ్ హెచ్ ఓ గీతాభాయ్



**కృత్తివెన్ను,జూలై 23 (వార్తాప్రభ) :** చిన్న పాండ్రాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డి ఎం హెచ్ ఓ గీతాబాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని వైద్య సిబ్బందిని ఉద్దేశించి సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించేలా చూడాలని, రోగులకు బాధ్యతాయుతమైన చికిత్సను అందించాలని పీహెచ్సీ వైద్యులు సూర్యతేజ మరియు సోనియా లకు సూచించారు. ప్రస్తుత వర్షాకాలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు విష జ్వరాలు అధికంగా ప్రబలే అవకాశం ఉందని, ఆ విషయాన్ని గుర్తు ఎరిగి ఆరోగ్య శాఖ సిబ్బందితో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాల్సిందిగా సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ వైద్యులు మరియు వైద్య సిబ్బందిపాల్గొన్నారు.

# జులై 27న మెగా జాబ్ మేళా

**మైలవరం,జూలై 23 (వార్తాప్రభ) :** స్థానిక డా.లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 27వ తేదీ శనివారం మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇళ్ళ రవి ప్రకటనలో తెలిపారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యా భివృద్ధి సంస్థ (APSSDC) సహకారంతో కళాశాల పూర్వ విద్యార్థులతో కలిసి సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ మెగా జాబ్ మేళాలో 17 ప్రతిష్టాత్మకమైన కంపెనీలు పాల్గొంటున్నాయని తెలియజేశారు.ఈ జాబ్ మేళా ద్వారా సుమారు 2000 ఉద్యోగాలకు అవకాశం కల్పిస్తున్నట్లుగా కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ అధికారి డా.ఎన్. వెంకటాద్రి తెలిపారు.మైలవరం పరిసర ప్రాంతాలలోని నిరుద్యోగులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.మెగా జాబ్ మేళాకు వచ్చే అభ్యర్థులు తమతో పాటు ఒరిజినల్ సర్టిఫికెట్లు,జిరాక్స్ కాపీలు, ఆధార్ కార్డు మొదలైన అన్ని ధ్రువపత్రా లతో హాజరు కావాలని తెలిపారు.ఈ కంపెనీల్లో ఎంపిక కాబడిన అభ్యర్థులకు వెంటనే జాబ్ ఆఫర్ లెటర్స్ ఇవ్వబడతాయన్నా రు.షార్ట్ లిస్ట్ కాబడిన వారికి తదుపరి రౌండ్ ఇంటర్వ్యూలు ఏర్పాటు చేయబడతాయని పేర్కొన్నారు.టెన్త్, ఐ టి ఐ, పోలిటెక్నిక్, డిగ్రీ, బి.టెక్, పీజి విద్యా అర్హతలు కలిగిన వారు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చనని APSSDC ఎన్టీఆర్ జిల్లా కోఆర్డినేటర్ డా.పి.నరేష్ కుమార్ తెలిపారు.విద్యార్హతలకు అనుగుణంగా ఉద్యోగాలు సాధించవచ్చు న్నారు.మరిన్ని వివరాల కోసం 6305004318 ఫోన్ నెంబర్ ను సంప్రదించాల్సిందిగా కోరారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188